

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

fb.com/vaartha Digital


Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

16-06-2025 సోమవారం

## 274కి చేరిన మృతుల సంఖ్య



## నేడు విశాఖకు సీఎం చంద్రబాబు



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు విశాఖపట్నం పర్యటనకు సిద్ధమయ్యారు. గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో ప్రయాణించి, విశాఖ చేరుకోనున్నారు. ఆయుర్వేదం, యోగా ప్రాచీన విలువల ప్రాధాన్యతను పెంపొందించే ఉద్దేశంతో ఈ యోగా వేడుకలు రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్నారు. చంద్రబాబు ఈ వేడుకల ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. వేడుకలు విజయవంతంగా జరగాలని సీఎంకు ఆకాంక్ష. టీడీపీ కార్యకర్తలతో సమావేశం పీఎంపాలె పరిధిలోని కన్వెన్షన్ హాలులో చంద్రబాబు టీడీపీ నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించి తాజా రాజకీయ పరిణామాలు, యోగా వేడుకల జనసంబంధ కార్యక్రమాలపై దిశానిర్దేశం చేయనున్నారు. పార్టీ శ్రేణులు యాక్టివ్‌గా పనిచేయాలని సూచనలు ఇవ్వనున్నారు. ముఖ్యంగా విశాఖ ప్రాంతంలో పార్టీ పునాదులను బలపరిచేందుకు ఈ సమావేశాన్ని వేదికగా చేసుకోవాలని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. పల్లా శ్రీనివాస్ కుటుంబానికి పరామర్శ విశాఖ పర్యటనలో భాగంగా చంద్రబాబు టీడీపీ నేత పల్లా శ్రీనివాస్ ఇంటికి వెళ్లనున్నారు. ఇటీవల కుటుంబంలో సంభవించిన విషాద ఘటనకు సంబంధించిన పరామర్శ నిమిత్తంగా ఆయన ఇంటికి చేరుకుంటారు. కుటుంబ సభ్యులకు మద్దతుగా ఉన్నానని, పార్టీ తరఫున పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని భరోసా ఇస్తారు. నాయకుడిగా మానవీయ విలువలతో కూడిన ప్రవర్తన చూపడం చంద్రబాబుకు ప్రత్యేకతగా నిలుస్తోంది.

## నేడే క్యాబినెట్ భేటీ.. బిగ్ అప్డేట్ వచ్చేనా?



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక దశలోకి ప్రవేశిస్తోంది. కొత్త మంత్రుల ప్రమాణస్వీకారం అనంతరం మొదటిసారిగా ఇవాళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ప్రాధాన్యత పెరిగినట్లుగా సమాచారం. తాజాగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు ముఖ్యమంత్రి కీలక బాధ్యతలు అప్పగించే అవకాశముందని సమాచారం. ఈ సందర్భంగా ప్రతి మంత్రికి సంబంధిత శాఖలపై స్పష్టమైన దిశానిర్దేశాలు చేసే అవకాశం ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఈ సమావేశంలో రాజీవ్ యువ వికాసం పథకంపై ముఖ్యంగా చర్చ జరగనుంది. యువతకు ఉద్యోగ అవకాశాలు, స్కిల్స్ అభివృద్ధి చేసేలా ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపుదిద్దనుంది. అంతేగాక, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కూడా చర్చించే అవకాశం ఉంది. గత కొన్ని నెలలుగా ఆలస్యమవుతున్న స్థానిక సంస్థల ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని భావిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్‌పై ఓ స్పష్టత వచ్చే అవకాశముంది. పలు కీలక నిర్ణయాలు వెలువడే అవకాశం అదే సమయంలో రైతు భరోసా పథకం అమలు, అలాగే యాసంగి పంటల పెండింగ్ నిధుల చెల్లింపు వంటి అంశాలు కూడా ఈ భేటీలో చర్చకు రానున్నాయి. రైతులకు పంట సాయంగా ఇచ్చే నిధులను వెంటనే విడుదల చేయాలన్న దిశగా నిర్ణయం తీసుకునే అవకాశముంది. కొత్త మంత్రివర్గ సమావేశం కాబట్టి, సంక్షేమ పథకాల అమలుపైనా ప్రభుత్వ దృష్టి పెట్టనుంది. తాజా భేటీలో పలు కీలక నిర్ణయాలు వెలువడే అవకాశం ఉండటంతో అందరి దృష్టి ఈ సమావేశంపై కేంద్రీకృతమైంది.

## సర్కార్ బడుల్లో ఉచితంగా సాంకేతిక విద్య



ప్రముఖ ఎన్జీవోలతో విద్యాశాఖ ఎంఒయు : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతికబోధన సేవలను ఉచితం గా అందించాలన్న లక్ష్యంతో ప్రముఖ సంస్థలతో విద్యాశాఖ కుదుర్చుకుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన 6 ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఆధు నాతన ఎడ్‌టెక్ సదుపాయాలను ప్రభుత్వం అందించనుంది. ఇందుకు నందన్ నీలేకణి నేతృత్వంలోని ఎక్స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్ పాండే అధ్వర్యంలోని ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబార్ నిర్వహిస్తున్న పైజామ్ పౌండేషన్, సఫీనా హుస్సేన్ అధ్వర్యంలోని ఎడ్యుకేట్ గర్ల్స్ లాంటి పేరొందిన సంస్థలతో విద్యాశాఖ సిఎం రేవంత్ సమక్షంలో ఆదివారం ఎంఒయు కుదుర్చుకుంది. కృత్రిమ మేధ ఆధారిత పరిష్కారాలకు ప్రాధాన్యం దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పేరొందిన సంస్థల భాగస్వామ్యంతో రాష్ట్ర విద్యా రంగంలో విప్ల వాత్మక మార్పులు తీసుకురావచ్చని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలోవిద్యానాణ్యత ప్రమాణాలను మెరుగుపరచాలన్న సిఎం ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాలకు ఆకర్షితులై రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు వస్తున్న వివిధ సంస్థలు. నందన్ నీలేకణి నేతృత్వం లోని ఎక్స్టెప్ ఫౌండేషన్ కృత్రిమ మేధ ఆధారిత ప్లాట్ ఫారమ్ 540 పాఠశాలలలో పని చేస్తుంది. ఇకపై 33 జిల్లాల పరిధిలో 5,000కి పైగా ప్రాథమిక పాఠశాలల కు విస్తరించనుంది. మూడో తరగతి నుంచి 5వ తరగతి వరకు బేసిక్ భాషలు, గణితం శిక్షణ మూడో తరగతి నుంచి 5వ తరగతి వరకు తెలుగు, ఇంగ్లిష్ భాషలతో పాటు మ్యాథ్స్ బేసిక్స్ ను ఈ సంస్థ అందిస్తుంది. ఫిజిక్స్ వాలా ఇంటర్ విద్యార్థులకు నీట్, జేఈఈ, క్లాట్ పరీక్షలకు సన్నద్ధులను చేస్తుంది. ఖాన్ అకాడమీ రాష్ట్రంలో 6వ తరగతి నుంచి పదోతరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలకు అను గుణంగా వీడియో ఆధారిత స్టెమ్ శిక్షణను అందజేస్తుంది. డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలో ప్రజ్వల ఫౌండేషన్ 6వ తరగతి నుంచి క్లాస్ 12 వరకు విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా బాల సురక్ష, రక్షణ కార్యక్రమాలు ప్రారంభిస్తుంది. పై జామ్ ఫౌండే షన్ ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు కోడింగ్, కంప్యూటేషనల్ థింకింగ్పై శిక్షణను అందిస్తుంది. పాఠశాలలకు దూరంగా ఉన్న 16 వేలకు పైగా బాలికలు తిరిగి బడికి ఎడ్యుకేట్ గర్ల్స్ సంస్థ రాష్ట్రంలో పాఠశాలలకు దూరంగా ఉన్న 16 వేలకు పైగా పిల్లలను తిరిగి బడిలో చేర్చిం చటంతో పాటు, బాలికల అక్షరాస్యత, విద్యా అవకాశాలను మెరుగు పరుస్తుంది. ఈ కార్యక్ర మంలో ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, విద్యాశాఖ సెక్రటరీ యోగితారాణా, సిఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నర్సింహారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలస్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ స్పెషల్ సెక్రటరీ హరిత, ఎక్ స్టెప్ ఫౌండేషన్ సీఈవో జగదీష్ బాబు, ప్రజ్వల ఫౌండేషన్ చీఫ్ డా. సునీతా కృష్ణన్, ఫిజిక్స్ వాలా కోఫౌండర్ ప్రతీక్ మహే శ్వరి, ఖాన్ అకాడమీ ఇండియా ఎండీ స్వాతి వాసుదేవన్, పైజామ్ పౌండేషన్ ఫౌండర్ షోయబ్ దార్, ఎడ్యుకేట్ గర్ల్స్ సిఈవో గాయత్రి నాయిర్ లోబో, తదితరులు పాల్గొన్నారు.

## మరో 2 స్పేస్ పార్కులు

శ్రీవారి కోట, లేపాక్షి వద్ద ఏర్పాటు యోచన విజయవాడ: రాష్ట్రంలో మరో 2 చోట్ల అంతరిక్ష పార్కుల ఏర్పాటుదిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం



చేసారు. రాష్ట్రంలో అంతరిక్షపార్కులు ఇతర అంశాలపై భవిష్యత్తు కార్యచరణపై సిఎం చంద్రబాబు నాయుడు వేదికగా సమాచారాన్ని వెల్లడించారు. సిఎంవోనుండి అంతరిక్షపార్కులుపై స్పష్టత నిస్తున్న ప్రకటన విడుదలయింది. ప్రస్తుతం అంతరిక్ష కేంద్రం ఉన్న శ్రీహరికోట సమీపంలోనే ఒక పార్కు, అనంతపురం జిల్లాలోని లేపాక్షిలో మరోక పార్కు ఏర్పాటు చేయాలనిచూస్తున్నారు. వీటిని దృష్టిలో ఉంచుకునే ఇస్రో మాజీ అధిపతి డాక్టర్ సోమనాథ్ను ప్రభుత్వ సలహాదారుగా నియమించారు. ఆయన ఆధ్వర్యంలోనే అంతరిక్ష రంగంపై ప్రభుత్వం అడుగులు వేస్తుంది. శ్రీహరికోట దగ్గర్లో వాహక నౌకలతోపాటు కీలకమైన ప్రొపెలెంట్ లాజిస్టిక్ తయారీ చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. లేపాక్షి వద్ద ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో అంతరిక్ష పరిశ్రమలు ఏర్పాటు చేయనున్నారు. దేశంలోనే ఏకైక స్పేస్ పోర్టు ఉన్న ఆంధ్రప్రదేశ్ శ్రీసిటీలో రాకెట్ ప్రయోగాలకు సంబంధించిన విఆర్వి (స్వదేశీ ద్రవ హైడ్రోజన్ నిల్వ ట్యాంక్), డానియేల్ ఇండియా (మొబైల్ లాంచ్ పెడెస్టల్స్ బిల్డర్లు), రోటోలోక్ (ఘన ఇంధన ఇంజిన్ల కోసం వాల్వులు), టిహెచ్కె ఇండియా (చంద్రయాన్3లో వినియోగించిన లీనియర్ మోషన్ గైడ్లు), నోవాఎయిర్ (ద్రవ ఆక్సిజన్ సరఫరా), వాల్ మెట్ ఇంజినీరింగ్ (ఏరోస్పేస్ గ్రేడ్ మిశ్రమ లోహాల ప్రాసెసర్లు), సిద్ధార్థ లాజిస్టిక్స్ (సున్నితమైన ఇస్రో పేలోడ్ లాజిస్టిక్‌లు) సంబంధించిన పరిశ్రమలు ఉన్నాయి. పశ్చిమ గోదావరి జిల్లాలో ఆంధ్రా షుగర్స్ ప్రొపెలెంట్ యూనిట్ ఉంది. వీరు ఇస్రోకు ఎప్పటి నుంచో రాకెట్ ఇంధనం (ఎంఎంహెచ్, యూడీఎంహెచ్) ను సరఫరా చేస్తున్నారు. తమిళనాడు, గుజరాత్, కర్ణాటక రాష్ట్రాలు తమ సొంత అంతరిక్ష పాలసీల రూప కల్పనలో ముందు వరుసలో ఉన్నాయి. ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్(ఇన్స్పేస్) కూడా అక్కడ వాహకనౌకలు, ఉపగ్రహాలు, పరికరాల తయారీపై దృష్టి పెట్టాయి. గుజరాత్ ఉపగ్రహాలు, పేలోడ్లపై, తమిళనాడు వాహకనౌకలపై దృష్టి పెట్టాయి. కర్ణాటక ఇప్పటికే ఇస్రోకు సంబంధించిన కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా మారింది. దేశంలోనే ఏకైక స్పేస్ పోర్టు ఉన్న ఆంధ్రప్రదేశ్ మాత్రం రావాల్సినంత గుర్తింపు ఇంకా రాలేదు. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సిఎం చంద్రబాబు అందుకే సిఎం చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకొని నూతన పాలసీతో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతం. అంతరిక్ష కేంద్రం ఉన్న శ్రీహరికోట సమీపంలోనే ఒక పార్కు, అనంతపురం జిల్లాలోని లేపాక్షిలో మరోక పార్కు ఏర్పాటు చేయాలని చూస్తున్నారు. వీటిని దృష్టిలో ఉంచుకునే ఇస్రో మాజీ అధిపతి డాక్టర్ సోమనాథ్ను ప్రభుత్వ సలహాదారుగా నియమించారు. ఆయన ఆధ్వర్యంలోనే అంతరిక్ష రంగంపై ప్రభుత్వం అడుగులు వేస్తుంది.

>> 2

## కృష్ణా రిజర్వాయర్లకు జలకళ

**హైదరబాద్ :** తెలుగు రాష్ట్రాలకు ప్రాణధారమైన కృష్ణానదిలో జలప్రవాహం పెరిగితే గోదావరి నది మందగమనంతో ప్రవహిస్తున్నది. కృషా గోదావరి నదులపై ఉన్న జలాశయాల్లో 289.52 టిఎంసిల నీరు అందుబాటులో ఉంది. గత ఏడాది కంటే 81.46టిఎంసిల అధికమైన నీరు జలశాయాల్లో ఉంది. గత ఏడాది జూన్ 15న 207.06టిఎంసిల నీరు మాత్రమే జలాశయాల్లో ఉంది. తెలంగాణతో పాటు ఎగువన ఇతర రాష్ట్రాల్లో కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ, ముసురు వర్గాలకు జూరాల జలశయానికి వరద వస్తోంది. కృష్ణానదిలో రోజురోజు రోజురోజుకూ నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. జూరాల, సుంకేసుల జలాశయం నుంచి వస్తున్న వరద జలాల ప్రవాహంతో మండలంలోని మంచాలకట్ట. జటప్రోల్, మల్లేశ్వరం, కొల్లాపూర్ మండలంలోని సోమశిల, అమరగిరి తదితర గ్రామాల్లో కృష్ణానది నీటి మట్టం పెరిగింది. జలశయాల్లో కృష్ణానదికి వరద పెరగడంతో నదిలో చేపలు పట్టడానికి మత్స్యకారులు ఎవరూ వెళ్ల పరివాహక ప్రాంతాల్లో రాదని కృష్ణానది పరివాహక ఉండే ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వాసులను జలశయాల్లో కృష్ణానదికి వరద అధికారులు హెచ్చరిస్తున్నారు. జిల్లా వాసులను అధికార గోదావరి కృష్ణనదులపై ఉన్న జలశయాల్లో గత ఏడాదితో పోల్చితే నీరు సంతృప్తికరంగానే ఉంది. వ్యవసాయ పనులు ప్రారంభించడానికి వీలుగా నీరు ఉంది. లాల్బహుద్దూర్ శాస్త్రి ఆలమట్టి ప్రాజెక్టు లో గత ఏడాది 26.96 టిఎంసిల నీరు ఉంటే ఈ యేడాది65, 95 టిఎంసిల నీరు ఆదివారం సాయంత్రం వరకు ప్రాజెక్టు జలాశయంలో ఉంది. నారాయణ పూల్లో 31.47 టిఎంసీలు ప్రస్తుతం నీరు ఉండగా గత ఏడాది ఇదే రోజు 24.92 టిఎంసిలు ఉంది. ఉజ్జయినిలో 87.4టిఎంసీలు ప్రస్తుతం ఉండగా గత ఏడాది 36.98 టిఎంసిలు ఉంది. జూరాలలో గత ఏడాది కంటే 1.73 టిఎంసిలు తక్కువ నీరు ఉంది. గత ఏడాది 7.89టిఎంసిలు ఉంటే ఈ ఏడాది6.16 టిఎంసిలు మాత్రమే ఉంది.

>> 2

## మేడిగడ్డ బాధ్యులైన 17 మందిపై క్రిమినల్ కేసులు






**హైదరబాద్:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్లో కీలకమైన మేడిగడ్డ కుంగుబాటుకు బాధ్యులైన ఇంజనీర్లు, ఇతర అధికారులపై విజిలెన్స్ మాన్యువల్ ఆధారం చర్యలు తీసుకొనేందుకు సోమవారం షోకాజ్ నోటీసులు జారీచేసేందుకు తెలంగాణ నీటిపారుదలశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా కు ప్రభుత్వం నుంచి సంకేతాలు అందినట్లు తెలిసింది. విజిలెన్స్ కమిషన్ నివేదిక ఆధారంగా 17 మంది అధికారుల పైన, నిర్మాణ సంస్థ ఎల్అండి, పిఇఎస్ పైన క్రిమినల్ ప్రొసీడింగ్ చేపట్టనన్నట్లు తెలిసింది. క్రిమి నల్ కేసులు నమోదు చేసే అధికారుల తోపాటు శాఖపరమైన చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ నివేదికలో పేర్కొన్న 64 మందికి కూడా షోకాజు నోటీసులు జారీచేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ ఏకంగా 17 మంది సీనియర్ ఇంజినీర్లపై క్రిమినల్ కేసులకు సిఫార్సు చేసింది. అందులో అంతా మేడిగడ్డతో సంబం ధం ఉన్నవారేనని తెలిసింది. నిర్మాణంతో పాటు డిజైన్లు, క్వాలిటీ కంట్రోల్, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ తది తర విభాగాల్లో పని చేసిన ఇంజినీర్లు ఉన్నట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. క్రిమినల్ కేసుకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సిఫార్సు చేసిన వారిలో కాళేశ్వరం మాజీ ఇఎన్సి నల్లా వెంకటేశ్వర్లుతో పాటు గతంలో ఎస్ఇగా పని చేసిన రమణా రెడ్డి, ప్రస్తుత ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ తిరుపతి రావు తదితరులున్నట్లు సమాచారం. తెలంగాణ ప్రభుత్వం ప్రత్య క్షచర్యలను చేపడుతోంది ఇప్పటికే కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్లో కీలకపాత్ర పోషించిన గజ్వేల్ డిప్యూటీ ఇఎన్సి హరీరామ్, ఇఇ నూనెశ్రీధర్ వంటివారి ఇళ్ళపై ఎసిబి దాడులతో తెలంగాణ ప్రభుత్వం ప్రత్యక్షచర్యలను చేపడుతోంది. మరోవైపు 2017 సెప్టెంబరు 12న సాధారణ పరిపాలన శాఖ జారీ చేసిన ఆదేశాలకు ఇచ్చిన నివేదికలోని సిఫార్సు లపై విజిలెన్స్ మాన్యువల్ ఆధారంగా చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ నిర్ణయించినట్లు తెలిసింది. ముఖ్యంగా ఎల్ అండి, పిఇఎస్ సంస్థల నుంచి మేడిగడ్డ 7వబ్లాకు పునరుద్ధరణకు అయ్యే వ్యయాన్ని కాంట్రాక్టర్ పునరుద్ధరణకు అయ్యే వ్యయాన్ని కాంట్రాక్టర్ నుంచి వసూలు చేయాలని విజిలెన్స్ నివేదించింది. నిర్మాణంలో లోపం జరిగి రాఫ్ట్ కింద పైపింగ్ జరగడం, గుంత ఏర్పడటం, కుంగడం వంటి పరిణామాలు చోటు చేసుకుని ప్రాజెక్టు వైఫల్యంకు కారణమైందని నివేదించారు.

>> 2

## అనర్హులకు ఇళ్లు వస్తే రద్దు చేస్తాం - పొంగులేటి




తెలంగాణ రాష్ట్రంలో అందరికీ స్వగృహం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించింది. అయితే ఈ పథకం ప్రయోజనం అనర్హులకు అందకుండా చూసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ - అర్హత లేని వారికి ఇళ్ల మంజూరు చేస్తే తక్షణమే రద్దు చేస్తాం. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు అందేలా చర్యలు తీసుకుంటాం" అని అన్నారు. ఐదేళ్లలో 20 లక్షల ఇళ్ల లక్ష్యం ఇదే సందర్భంలో మంత్రి పొంగులేటి, రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన లక్ష్యం ఐదేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి పంపిణీ చేయడం అని ప్రకటించారు. ఈ పథకంతో తెలంగాణలో నిరాశ్రయుల సమస్యను పూర్తిగా పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. అన్ని జిల్లాల్లో సమన్వయంతో ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని చేశారు. ప్రజల ఆత్మగౌరవమే ప్రభుత్వ లక్ష్యం తెలంగాణలో ప్రజల ఆత్మగౌరవం, అభివృద్ధి, సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తెలిపారు. గత పదేళ్ల పాలనలో నిర్వర్తించని విధులను ప్రజా ప్రభుత్వం వేగంగా పూర్తి చేస్తోందన్నారు ప్రజా ప్రభుత్వం వేగంగా పూర్తి చేస్తోందన్నారు. ప్రజా ప్రభుత్వం వేగంగా పూర్తి చేస్తోందన్నారు. భవన నిర్మాణాలతో పాటు విద్య, వైద్యం, సాగు, ఉద్యోగాల పంపిణీ వంటి రంగాల్లో కూడా సమగ్ర అభివృద్ధి జరగనుందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ప్రజల మద్దతుతో ప్రజల కోసం పని చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## కొనసాగుతున్న కేటీఆర్ ఏసీబీ విచారణ

ఫార్ములాఈ కేసు దర్యాప్తులో కేటీఆర్ హాజరు ఫార్ములాఈ కార్ రేసును నిర్వహించే పేరుతో కోట్లాది రూపాయల ప్రభుత్వ ఖర్చులను నిర్వాహక సంస్థలకు దారితీసేలా నిర్ణయాలు తీసుకున్నారనే ఆరోపణలతో ఈ కేసు దర్యాప్తు జరుగు తోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఏసీబీ విచారణకు హాజ రయ్యారు. బంజారాహిల్స్‌లోని అవినీతి నిరోధక శాఖ కార్యాలయంలో విచారణ కొనసాగుతోంది. కేటీఆర్ తో పాటు మాజీ అదనపు అడ్వకేట్ జనరల్ రామచందర్ రావు కూడా విచారణకు హాజ రయ్యారు. ఈ ఇద్దరిని విచారణకు పిల వడం, ఒకేసారి హాజరుకావడం రాజకీయంగా కీలక పరిణామంగా భావిస్తున్నారు. కేసీఆర్‌తో కీలక చర్చలు – హరీశ్ రావు కూడా హాజరు ఈ విచారణకు ముందు కేటీఆర్, తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత మరియు మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును నందీ నగర్ నివాసంలో కలిశారు. ఈ సమావేశంలో ఫార్ములాఈ కేసు పరిణామాలు, దర్యాప్తు అభివృద్ధి, తదుపరి చట్ట పరమైన వ్యూహాలు వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు సమా చారం. మాజీ మంత్రి, సిదిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు కూడా ఈ సమా వేశంలో పాల్గొనడం గమ నార్హం. బీఆర్ఎస్ సీనియర్ నేతల మధ్య జరిగిన ఈ రహస్య సమావేశం రాజకీయ వర్గాల్లో చర్చ నీయాం శంగా మారింది. ఈ భేటీ అనంతరం కేటీఆర్ తెలంగాణ భవన్‌కు చేరుకుని మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు మరియు పార్టీ కీలక నేతలతో సమా వేశమయ్యారు. పార్టీ పరంగా సంఘీభావాన్ని మెరుగుపరిచే దిశగా సమావేశాన్ని పరిగణిస్తున్నారు. అనంతరం ఆయన బంజారా హిల్స్‌లోని ఏసీబీ కార్యాలయానికి చేరుకున్నారు. విచారణకు వెళ్లే సమయంలో ఆయన



మీడియాతో మాట్లాడుతూ, తాను భయం లేని వైఖరిని మరోసారి స్పష్టం చేశారు. జైలుకెళ్లిన భయమే లేదు – కేటీఆర్ ధైర్యవాక్యం ఏసీబీ విచారణకు ముందు మీడియాతో మాట్లాడిన కేటీఆర్..గతంలో రాష్ట్ర సాధన కోసం జైలుకెళ్లిన అనుభవాన్ని గుర్తు చేశారు. విచారణకు రావాలంటూ ఇప్పటికే మూడుసార్లు పిలిచారు. ఇంకో 30 సార్లు పిలిచినా వస్తాను.

# మరో 2 స్పేస్ పార్కులు


>> శ్రీహరికోట దగ్గర్లో వాహక నౌకలతోపాటు కీలకమైన ప్రొపెలెంట్ లాజిస్టిక్ తయారీ చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. లేపాక్షివద్ద ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో అంతరిక్ష పరిశ్రమలు ఏర్పాటు చేయనున్నారు. తిరుపతి జిల్లాలోని శ్రీహరికోటలో రాకెట్ కేంద్రం ఉన్నప్పటికీ దానికి కావాల్సిన సామగ్రి తమిళనాడు, కర్ణాటక, కేరళ తదితర రాష్ట్రాల నుంచి తీసుకొస్తున్నారు. అక్కడ నుంచి శ్రీహరికోటకు తీసుకొచ్చేందుకు ఎక్కువ సమయం పడుతోంది. ఇంకా దీనివల్ల ప్రయోగాలు ఆలస్యం అవుతున్నాయి. వీటిన్నింటినీ దృష్టిలో పెట్టుకొని ఆంధ్రప్రదేశ్లోనే అంతరిక్ష పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఇందుకు కేంద్రం నుంచి సానుకూలత లభించిందన్నారు. దేశంలోని టాప్ 3 స్టీల్ పరిశ్రమలతో స్టీల్ హబ్గా తీర్చిదిద్దడం, అలాగే పెట్రో కెమికల్స్, గ్యాస్ట్రోడ్, పోర్టుల అభివృద్ధి, పెట్రోకెమికల్స్ మెడికల్ టెక్, షిప్ బిల్డింగ్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, క్లీన్ టెక్, లేబర్ ఇంటెన్సివ్ మాన్యుఫాక్చరింగ్పై దృష్టిపెట్టాలని నిర్ణయించారు. 4 నుంచి 5 లక్షల ఉద్యోగాల కల్పన వచ్చే 7 ఏళ్లలో ఐటీ రంగంలో కనీసం 4 నుంచి 5 లక్షల ఉద్యోగాల కల్పన జరగడం లక్ష్యంగా నిర్దేశించారు. డేటా సెంటర్లు, స్టార్టప్లు ఇన్నోవేషన్ సెంటర్లు ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న 4 రైల్వే ప్రాజెక్టులతో పాటు అదనంగా 2032 కల్లా మరో 7 కొత్త రైల్వే ప్రాజెక్టులు పూర్తి చేయనున్నారు. తమది కూటమి ప్రభుత్వమైనా పరిమితులేం లేవని, ఒకే మాట మీద ముందుకెళుతున్నామని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి ఎంత ముఖ్యమో, అరాచకాల్ని అడ్డుకోవడమూ అంతే ముఖ్యమని చెప్పారు. ఎంతో బాధ్యతగా మంచి పనులు చేస్తున్నామని, కూటమి అధికారంలోకి వచ్చాక పోలవరం ప్రాజెక్టును పట్టాలెక్కించామని తెలిపారు. అదేవిధంగా అమరావతి పనుల్ని గాడిలో పెట్టామని, రూ.11,000 కోట్ల కేంద్రసాయం తెచ్చి, విశాఖ ఉక్కును నిలబెట్టామన్నారు. అవన్నీ కూటమి ప్రభుత్వం వల్లే జరిగాయన్న విషయాన్ని గుర్తించాలని, వాటిని పట్టించుకోకుండా ఇంకా ఏమీ చేయట్లేదంటే ఎలా అని ప్రశ్నించారు. కూటమిలో మూడు పార్టీల మధ్య క్షేత్రస్థాయి వరకూ సమస్యలు లేకుండా అన్ని చర్యలూ తీసుకుంటున్నామని సీఎం పేర్కొన్నారు. న్యుఫాక్చరింగ్ నోడ్స్, పోర్టులకు అనుకూలించేలా కొత్తగా 9 రోడ్డు ప్రాజెక్టులు చేపట్టనున్నారు. ఎవరి విద్యుత్ వాళ్లే ఉత్పత్తి చేసుకుంటే విద్యుత్ సరఫరా నష్టాలు అనేవి ఉండవని సిఎం అభిప్రాయపడ్డారు. ఇవి వాహనాలకు ఖర్చులు కూడా పూర్తిగా తగ్గిపోతాయన్నారు. సోలార్, విండ్ పవర్తో పాటు పంప్డ్ ఎనర్జీ, బ్యాటరీ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. ఇందుకుతగ్గ వనరులు రాష్ట్రంలో పుష్కలంగా ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆశయం నెరవేరేందుకు నీతి ఆయోగ్ సహకారం కూడా కోరారు.

# కృష్ణా రిజర్వాయర్లకు జలకళ

>> టిఎంసిల నీరు శ్రీశైలంలో గత ఏడాదితో పోల్చితే 25టిఎంసిలు నీరు అధికంగా జలాశయంలో ఉంది. పోయిన ఏడాది 34.79 టిఎంసిలు ఉంటే ఈయేడాది 60.46టిఎంసిలు అందులో ఉంది. నాగార్జునసాగర్లో కూడా అధికంగా నీరు ఉంది గత ఏడాది 122.69 టిఎంసిల నీరు ఎన్ఎస్పిలో ఉండగా ప్రస్తుతం అందులో 137.17టిఎంసిల నీరు అందులో ఉంది.పులిచింతలలో 24.63 టిఎంసిలు ఉంది గతజూన్ 15న ఇక్కడ 0.75టిఎంసిల నీరుమాత్రమే నిల్వ ఉండేది.కృష్ణా డెల్టాలో కూడా పోయిన ఏడాదితో పోల్చితే ఒక టీఎంసి అందులో అధికంగా ఉంది 3.07 టిఎంసిలు ప్రస్తుత నీటినిల్వ అని అధికారులు తెలిపారు. గత ఏడాది గోదావరిలో కూడా నీరు గత ఏడాదితో పోల్చితే ఎక్కువగానే ఉంది. గైక్వార్డ్ ప్రాజెక్టులో 48.9 టిఎంసిలునీరు ఉంది. గత ఏడాది ఇదే రోజు ఇక్కడ 30.4 టిఎంసిల నీరు ఉంది. ఉత్తర తెలంగాణ వరప్రదాయిని శ్రీరామసాగర్లో గత ఏడాది కంటే 6టిఎంసీలు అధికంగా నీరు ఉంది. శ్రీరామసాగర్లో 13.83టిఎంసిలు ఉంది. సింగూరులో 19.31 టిఎంసిలు, నిజామ్ సాగర్లో 6.06, మిర్మానేరులో 6.92 టిఎంసిలు, లోయర్ మానేరులో 6.47, కడెంలో 065టిఎంసిలు, శ్రీపాద ఎల్లంపలిలో 8.7గోదావరి డెల్టా3.01 టీఎంసీలు నీరు ఉంది. తెలంగాణాలోని గోదావరి బేసిన్లోని మధ్యతరహా ప్రాజెక్టుల్లో గరిష్టనిల్వ 46658 ఎంసిఎఫ్ టి కాగా ప్రస్తుతం 17989 ఎంసిఎఫ్టి నీరు ఉంది. అధికంగానే కృష్ణాబేసిన్ లోని మధ్యతరహా ప్రాజెక్టుల్లో 7674 ఎంసిఎపిటి నీరు నిల్వఉంది. మొత్తంగా మధ్యతరహా ప్రాజెక్టుల్లో గత యేడాది కంటే నీరు అధికంగానే ఉంది. తెలంగాణలో మధ్యతరహా ప్రాజెక్టులు మొత్తం గరిష్ఠంగా 62126 ఎంసిఎఫ్టి నిల్వ నీరు సామర్థం కలిగి ఉంటే ప్రస్తుతం అందులో 25660 టిఎంసిల నీరు నిలిచి ఉంది. గోదావరి బేసిన్లోని మధ్యతరహా ప్రాజెక్టుల్లో 1059 క్యూసెక్కుల నీటి ఇన్ఫ్లో ఉండగా కృష్ణా బేసిన్లో 720 క్యూసెక్కుల నీరు ఇన్ఫ్లో ఉంది. మొత్తంగా రెండు బేసిన్లలో 1779 క్యూసెక్కుల ఇన్ఫ్లో మధ్యతరహా ప్రాజెక్టుల్లో ఉంది.

# మేడిగడ్డ బాధ్యులైన 17 మంది పై క్రిమినల్ కేసులు

>> ప్రభుత్వ ఖజానాకు నష్టం ఎల్అండ్ టిఇఎస్ అనుబంధ ఒప్పందం ప్రకారం చేయాల్సిన పనులు పూర్తి చేయకుండానే, పూర్తయినట్లు సర్టిఫికెట్ ఇమ్మని కోరినందుకు నిర్మాణసంస్థ పై చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ నివేదికలో ప్రత్యేకంగా సూచించింది. ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లకుండా చూసేలా రాష్ట్రస్థాయి స్టాండింగ్ కమిటీ సభ్యు లకు సమగ్రమైన మార్గదర్శకాలు జారీ చేయక పోవడంతో ఎస్ ఎల్ఎస్సీ చైర్మన్, సభ్యులు తమ బాధ్యతను పూర్తిగా ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్ పై నెట్టేస్తున్నారని విజిలెన్స్ తప్పుపట్టింది. నీటిపారుదలశాఖ కూడా నిర్లక్ష్యంగా ఏలాంటి శాఖపరమైన అవగాహన లేని ఎఇఇలను క్షేత్రస్థాయిలో నియమించి కాంట్రాక్టు సంస్థలు ఏదీ చెబితే దానికి అనుగుణంగా వ్యవహరించారని కనీసం ఎంబిబుక్స్ కూడా సరిగా నమోదు చేయలేని వైఫల్యం వారిలో కనిపించిందని తప్పు పట్టింది. కాంట్రాక్టరుకు ఆర్థికపరమైన చెల్లింపుల విషయంలో కూడా అనేక లొసుగులు ఉన్నట్లు విజిలెన్స్ నివేదికలో పేర్కొంది. కాంట్రాక్టర్తో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపేటప్పుడు, పనికి సంబంధించిన సర్టిఫికెట్లు జారీ చేసేటప్పుడు నిబంధనలు పాటించాలి. వీటిని ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించి ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించారని ఆర్థికశాఖను కూడా విజిలెన్స్ తప్పుపట్టింది. దీనితో ప్రభుత్వం విజిలెన్స్ మాన్యువల్ ప్రకారం క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేయాలని, అధికారులపై ఎఫ్ ఐఆర్ నమోదుకు ఆదేశించడం వంటి తీవ్రమైన చర్యలకు ఉపక్రమించేందుకు కసరత్తు చేస్తున్నది. నిర్లక్షయంగా వ్యవహరించిన అధికారులకు షోకాజ్ నోటీసు లు ఇచ్చి వివరణ కోరడం అందరికీ షోకాజ్ నోటీసులివ్వడం వంటివి చేసే అవకాశం ఉంది. 2023 అక్టోబర్ మేడి గడ్డ బ్యారేజీ కుంగడం, ఏడో బ్లాక్లో కొన్ని పియర్స్ దెబ్బతిన్న నేపథ్యంలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ దర్యాప్తు చేసి మార్చిలో నివేదిక అందజేసింది. దీన్ని పరిశీలించిన విజిలెన్స్ కమిషన్అందులోని సిఫార్సులను పూర్తిగా అమలు చేయాలని సూచిస్తూ, మార్చి 18న నీటిపారుదల శాఖ కార్యదర్శికి లేఖ రాసింది. బ్యారేజీ నిర్మాణంలో పలు అక్రమాలు ముఖ్యమంత్రి ఇటీవల మంత్రులతో జరిగిన సమావేశంలో విజిలెన్స్ నివేదికపై చర్యలు తీసుకోవాలని సూచించడంతో మళ్ళీ విజిలెన్స్ పై కదలిక వచ్చింది. బ్యారేజీ నిర్మాణంలో పలు అక్రమాలకు అవకాశం కల్పించారని గుర్తించిన కొందరు సీనియర్ ఇంజినీర్లపైన, నిర్మాణ సంస్థపైన క్రిమినల్ ప్రాసిక్యూషన్ చర్యలు తీసుకోవాలని, మిగిలిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని నీటిపారదలశాఖ మంత్రి ఉత్తమ్ రెండు రోజులక్రితం నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల కు ఆదేశాలు ఇచ్చారని నీటి పారుదలశాఖ ఉద్యోగులు చర్చించుకొంటున్నారు. విజిలెన్స్ మాన్యువల్ ప్రకారం చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిసింది. దీనిపై తదు పరి కార్యాచరణ బాధ్యతను సలహాదారు ఆదిత్యనాథ్ దాస్ కు అప్పగించారు.



# రాజమహేంద్రవరం నుండి అరుణాచలంకి ఏపీఎస్ఆర్టీసీ సేవలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్ ట్రాన్స్ పోర్ట్ కార్పొరేషన్ భక్తుల కోసం ఒక ప్రత్యేక ఆఫర్ను అందు బాటులోకి తీసుకొచ్చింది. రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపో నుంచి ఈ నెల 22న అరుణాచలం యాత్ర పేరిట నాలుగు రోజుల పుణ్యయాత్ర ప్రారంభం కానుంది. ఈ యాత్రలో భక్తులు మూడు ప్రముఖ దేవాలయాలను సందర్శించే అరుదైన అవకాశం పొందనున్నారు. నాలుగు రోజుల ఈ యాత్రలో మూడు పుణ్యక్షేత్రాలను దర్శించుకోవచ్చు. కాణిపాకం, అరుణాచలం, తిరుపతి క్షేత్రాలను చూసేలా ప్లాన్ చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ ఈ ఏర్పాటు చేసింది. రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపో అధికారులు యాత్రకు సంబంధించిన వివరాలు తెలిపారు. ఈ అరుణాచలం యాత్ర కోసం ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ బస్సులో పుష్బ్యాక్ సీట్లు, టీవీ సౌకర్యం ఉన్నాయన్నారు.ఈ బస్సు 22వ తేదీ సాయంత్రం 4 గంటలకు రాజమహేంద్రవరం డిపో నుంచి బయలుదేరుతుంది. అధికారులు తె యాత్రలో భాగంగా కాణిపాకంలో మహాగణపతి ఆలయం దర్శనం ఉంటుంది. తరువాత అరుణాచలంలో అరుణాచ లేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకోవచ్చు. అక్కడ గిరి ప్రద క్షిణ కూడా ఉంటుంది. అరుణాచ లేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకోవచ్చు. అక్కడ గిరి ప్రద క్షిణ కూడా ఉంటుంది. చివరగా తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకునే అవకాశం ఉంది. ఈ యాత్రకు ఒక్కొక్కరికి బస్సు టికెట్ ధర రూ.3,500గా నిర ్ణయించారు. టికెట్ ధరలో అల్పాహారం, టీ, భోజనం ఖర్చులు ఉండవు. ఎవరైనా మార్గ మధ్యలో గదులు తీసుకోవాలనుకుంటే ఆ ఖర్చు కూడా యాత్రికులే భరించాలని ఆర్టీసీ అధి కారులు తెలిపారు.యాత్రకు వెళ్లాలనుకునేవారు ఆర్టీసీ కల్పిస్తున్న ఈ సౌకర్యాన్ని అందరూ ఉప యోగించుకోవాలని కోరుతున్నారు. అరుణాచలం యాత్రకు వెళ్లాలనుకునేవారు టికెట్ల కోసం ఆర్టీసీ డిపోలో సంప్రదించాలని అధికారులు సూచించారు. మరింత సమాచారం కోసం 95023 00189, 99666 66544, 98660 45588 నంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని సూచించారు. ఆర్టీసీ అధికారులు ఏపీలోని వివిధ డిపోలో నుంచి అరుచలానికి ప్రత్యేక ప్యాకేజీలో యాత్రను ప్లాన్ చేస్తున్నాయి. మూడు నుంచి రోజుల పాటూ ఈ యాత్ర ఉంటోంది. తాజాగా రాజ మహేంద్రవరం డిపో నుంచి యాత్ర ప్రారంభంకానుంది. ఆర్టీసీ అధికారులు ఏపీలోని వివిధ డిపోలో నుంచి అరుచలానికి ప్రత్యేక ప్యాకేజీలో యాత్రను ప్లాన్ చేస్తున్నాయి. మూడు నుంచి రోజుల పాటూ ఈ యాత్ర ఉంటోంది. తాజాగా రాజ మహేంద్రవరం డిపో నుంచి యాత్ర ప్రారంభంకానుంది.




# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి హైకోర్టులో దొరకని ఊరట



బీఆర్ఎస్ పార్టీకి చెందిన కమలాపురం ఎమ్మెల్యే పాడి కౌశిక్రెడ్డికి హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తనపై నమోదైన బెదిరింపుల కేసును కొట్టి వేయాలని కోరుతూ ఆయన తెలంగాణ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ను న్యాయస్థానం తిరస్కరించింది. సోమవారం జరి గిన విచారణలో హైకోర్టు న్యాయమూర్తి ఆయన దాఖలు చేసిన అభ్యర్థనపై సుదీర్ఘంగా వాదనలు విన్న అనంతరం, ఈ పిటిషన్లో వాస్తవాధారాలు లేవని వ్యాఖ్యా నిస్తూ తిరస్కరించారు. దీంతో పాడి కౌశిక్రెడ్డి ఎదుర్కొంటున్న బెదిరింపుల కేసు మరింత వేగంగా ముందుకు సాగే అవకాశముంది. ఇది ఆయనకు రాజకీయపరంగా తీవ్ర ఎదురు దెబ్బగా భావించవచ్చు.గ్రానైట్ క్వారీ భూ వివాదం నేపథ్యంలో కేసు నమోదుఈ కేసుకు సంబంధించి ముడి పుడిన విషయాలు కమలాపురం మండలం వంగపల్లి గ్రామానికి చెందు తాయి. అక్కడ స్థలంలో గ్రానైట్ వ్యాపా రం నిర్వహిస్తున్న మనోజ్ అనే వ్యాపారి, తనపై ఎమ్మెల్యే కౌశిక్రెడ్డి రూ.50 లక్షలు డిమాండ్ చేశారని ఆరోపించారు. ఈ మేరకు మనోజ్ భార్య ఉమాదేవి హన్మ కొండ జిల్లా సుబేదారి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో, తన భర్తకు వ్యాపార కార్యకలాపాల్లో ఆటంకాలు కలిగించడానికి కౌశిక్రెడ్డి ప్రయ త్నించారనీ, డబ్బులు ఇవ్వకపోతే తీవ్ర పరిణామాలు ఎదురవు తాయని బెదిరించారని తెలిపారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు పాడి కౌశిక్రెడ్డి పై ।శిది సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారం భించారు. హైకోర్టులో బెయిల్ పిటిషన్ – తిరస్కరణతో కేసు వేగం ఈ నేపథ్యంలో తనపై నమోదైన కేసు అసత్యమని, రాజకీయ ప్రత్య ర్థులు కుట్రపూరితంగా తనను ఇరికించారని పేర్కొంటూ పాడి కౌశిక్రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. కేసు విచారణలో ముందుకు సాగ కుండా ఉండేందుకు ఆయన పిటిషన్ దాఖలు చేశారు. అయితే న్యాయ స్థానం, పోలీసులు ఇప్పటివరకు సేకరించిన ఆధారాలను పరిశీలించిన అనంతరం, కేసులో విచారణ అవసరముందని భావించి ఆయన పిటిషన్ను తోసిపుచ్చింది. దీంతో బెదిరింపుల ఆరోపణలపై దర్యాప్తు మరింత లోతుగా సాగనుంది. హైకోర్టు తాజా తీర్పు ఈ కేసులో కొత్త మలుపును తీసుకొచ్చిందని న్యాయ వాదులు అభిప్రాయపడుతున్నారు. రాజకీయ వాతా వరణంలో వేడి – ప్రత్యర్థుల నుండి విమర్శలు ఈ పరిణామాలతో బీఆర్ఎస్ రాజ కీయ వర్గాల్లో గందరగోళం నెలకొంది. అధికారపార్టీకి చెందిన ఎమ్మెల్యేపై హైకోర్టు ఇలా వ్యాఖ్యా నించడం పార్టీ ప్రతిష్టకు గండికొట్టే అంశమని రాజకీయ విశ్లేషకులు అబి .ప్రాయపడుతున్నారు. ఇదే సమయంలో ప్రతిపక్ష పార్టీల నాయకులు ఈ ఘటనను బేధంతో వాడు కుంటున్నారు. కౌశిక్రెడ్డికి అధికార ఉన్న తాధికారుల మద్దతుతోనే ఇంతకాలం ఆయనపై చర్యలు తీసు కోవడం ఆలస్యం అయిందని కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఆరోపిస్తున్నారు. ఇకపై న్యాయ పరమైన పోరాటం ఎలా సాగు తుందన్నదే ఇప్పుడు ప్రధానంగా మారింది.

# మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని టీడీపీ కైవసం

టీడీపీకి కీలక విజయపతాకం – కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ పీఠం కైవసం ఎన్టీఆర్ జిల్లాలోని ప్రతిష్టాత్మక కొండపల్లి మున్సిపాలిటీ పీఠం చివరకు తెలుగు దేశం పార్టీ గెలుచుకుంది. చాలా కాలంగా రాజకీయంగా ఉత్కంఠకు కేంద్రంగా మారిన ఈ స్థానాన్ని చివరకు టీడీపీ కైవసం చేసుకోవడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. టీడీపీ అభ్యర్థి చెన్నుబోయిన చిట్టిబాబు మున్సిపల్ చైర్మన్గా ఎన్నికవ్వగా, స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి తర్వాత టీడీపీకి మద్దతు ప్రకటించిన శ్రీదేవి వైస్ చైర్పర్సన్గా ఎన్నుకోబడ్డారు. ఈ విజయం టీడీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఓటు సమీకరణల డ్రామా – స్వతంత్రుల ప్రాభావం కీలకం కొండపల్లి మున్సిపాలిటీలో మొత్తం 29 వార్డులు ఉన్నాయి. గత ఎన్నికల్లో టీడీపీ, వైసీపీ చెరో 14 స్థానాల్లో విజయం సాధించగా, ఒక స్థానంలో స్వతంత్ర అభ్యర్థి శ్రీదేవి గెలిచారు. ఈ సమీకరణల్లో, ఆమె టీడీపీకి మద్దతు ప్రకటించడంతో ఆ పార్టీ బలం 15కు పెరిగింది. అయితే, వైసీపీ తరఫున అప్పటి స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తన ఎక్స్ అఫిషియో ఓటును వినియోగించడంతో వైసీపీ బలం కూడా 15గా నిలిచింది. ఇదే సమయంలో, విజయవాడ పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న కేశినేని నాని టీడీపీ తరఫున తన ఎక్స్ అఫిషియో ఓటును వేశారు. కానీ, ఈ ఓటు చెల్లుబాటుపై వైసీపీ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. హైకోర్టు తీర్పు – టీడీపీకి ఊపిరి ఈ వివాదంపై విచారణ జరిపిన హైకోర్టు 2021లో కీలక తీర్పునిచ్చింది. కేశినేని నాని వేసిన ఎక్స్ అఫిషియో ఓటు చెల్లుబాటయ్యేంతటివేనని స్పష్టం చేసింది. అయితే, దీనికి సంబంధించిన ఆదేశాలను సీల్డ్ కవర్లో ఉంచి, తదుపరి అధికారిక ప్రకటన కోసం వేచి చూసింది. ఎట్టకేలకు, ఈరోజు అధికారులు సీల్డ్ కవర్ను తెరిచి, అధికారికంగా టీడీపీకి విజయాన్ని ప్రకటించారు. ఫలితంగా టీడీపీ బలం 16కు చేరింది. ఈ ప్రకటనతోనే చెన్నుబోయిన చిట్టిబాబు మున్సిపల్ చైర్మన్గా, శ్రీదేవి వైస్ చైర్మన్గా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. విజయోత్సవాల్లో టీడీపీ శ్రేణులు– రాజకీయంగా కీలక సిగ్నల్ ఈ విజయం టీడీపీకి కేవలం స్థానికస్థాయిలోనే కాకుండా, రాష్ట్ర రాజకీయాల్లోనూ సానుకూల సంకేతాల్ని ఇచ్చింది. ముఖ్యంగా 2024 అసెంబ్లీ ఎన్నికల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ పునర్నిర్మాణం జరుపుకుంటున్న టీడీపీకి ఈ విజయం శక్తినిచ్చే అంశంగా మారింది. కొండపల్లి వంటి రాజ కీయంగా కీలకమైన మున్సి పాలిటీలో పార్టీకి చెరగని గుర్తింపు లభించడం, భవిష్యత్తు మున్సి పల్ ఎన్నికల్లోనూ పార్టీ ఆధిపత్యాన్ని సూచి స్తోంది. జాతీయ పార్టీగా ప్రాతినిధ్యం వహించిన వ్యక్తి ఓటు చెల్లుబాటు కావడం, అధికారపక్షం న్యాయపోరాటం నిరర్థకమవడం వంటి అంశాలు ప్రజల్లో టీడీపీ పట్ల విశ్వాసాన్ని పెంచాయి.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కొనసాగుతున్న విచారణ

తెలంగాణలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వివాదం రోజు రోజుకూ ముదురుతోంది. అక్రమంగా పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నేతలు, వ్యాపారవేత్తలు, అధికారి, సాధారణ ప్రజల ఫోన్లు ట్యాప్ చేసిన కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణను మరింత ముమ్మరం చేసింది. ఈ వ్యవహారంలో ప్రధాన నిందితుడు, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ మాజీ ఓఎస్డీ ప్రభాకర్ రావును ఈసారి మరింత లోతుగా విచారించేందుకు సిట్ రంగంలోకి దిగింది. విచారణలో వెల్లడైంది. రాణా ఎస్హెచ్ఓ, ఎస్ఐబీ సమాచారం చేరవేస్తున్నారనే అనుమానంతో, అతడి ఫోన్ను రహస్యంగా విన్నట్లు ప్రభాకర్రావు సమాధాన మిచ్చినట్లు తెలుస్తోంది. నేతలకు, వ్యాపారులకు మావోయి స్టులకు సహకరిస్తున్నారనే ముద్రవేసి ట్యాపింగ్కు అనుమతులు పొందినట్లుగా సమాచారం. ఇన్స్పెక్టర్కు మావోయిస్టులతో సంబంధాల ేముంటాయని సిట్ ప్రభాకర్రావును ప్రశ్నిం చినట్లు తెలుస్తోంది. ప్రణీత్ రావుకు అక్రమ





ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ మరింత దూకుడు పెంచింది. ఇప్పటికే 600 మంది బాధితుల జాబితాను సిట్ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. వారిలో కొందరు ఇబ్బందులకు గురైన తీరును వివ రించడం ద్వారా ప్రభాకర్రావు ఏం సమా ధానం చెబుతారనే విషయాన్ని సిట్ నమోదు చేయనున్నట్లు సమా చారం. మావోయిస్టు మూ ల్యాంకనంతో దుర్వినియోగం ప్రస్తుతం సిట్ దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. మంత్రి కుటుంబానికి చెందిన ఓ వ్యక్తి వ్యాపార సంస్థల ఉద్యోగులు దాదాపు 40 మంది ఉన్నట్లు సమాచారం. 2023 ఎన్నికల సమయంలో వారందరి ఫోన్లను అక్రమంగా వినడం ద్వారా వ్యాపార లావాదేవీలకు ఆటంకం కలిగించినట్లు సమాచారం. సదరు మంత్రి మావోయిస్టు ప్రభావిత ప్రాంతం నుంచి ప్రాతి నిధ్యం వహిస్తుండటంతో ఆ ఉద్యోగులందరూ మావోయిస్టులకు సహ కరిస్తున్నారనే కారణం చూపి, ఫోన్ అక్రమట్యాపింగ్కు పాల్పడినట్లు సిట్ దర్యాప్తులో బయట పడింది. అలాగే ఓ మహిళా ఎమ్మెల్యే ఫోన్నంబర్ను సైతం ఇలాగే ట్యాపింగ్ చేసి, ఆ సమాచారాన్ని అప్పటి బీఆర్ ఎస్ మంత్రి ఒకరికి చేరవేసినట్లు సిట్ గుర్తించింది. పోలీస్ అధికారుల ఫోన్లు కూడా ట్యాప్ ఈ ట్యాపింగ్ వ్యవహారం కేవలం రాజకీయ, వ్యాపార కోణంతో మాత్రమే పరిమితం కాలేదు. పోలీస్ విభాగానికి చెందిన కొందరి ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు పదోన్నతి ఈ వ్యవహారంలో మరో కీలక పాత్రధారి ప్రణీత్ రావు గురించి ప్రత్యేకంగా చర్చ జరుగుతోంది. 2007 బ్యాచ్ ఎస్ఐగా పోలీస్శాఖలో అడుగుపెట్టిన ప్రణీత్రావుకు మునుగోడు ఉపఎన్నిక రూపంలో బంపర్ బొనాంజా లభించింది. ఆ ఎన్నికల సమయంలో ఎస్ఐబీలోని స్పెషల్ ఆపరేషన్స్ టార్గెట్లో ఫోన్ల అక్రమట్యాపింగ్కు పాల్పడినందుకు ప్రతిఫలంగా ప్రణీత్రావుకు ప్రభాకర్రావు డీఎస్పీగా పదోన్నతి ఇప్పించారు. 2022 నవంబర్లో ఉపఎన్నిక జరగ్గా, 2023 మార్చి 31న ప్రణీత్రావు డీఎస్పీ అయ్యారు. 2007 బ్యాచ్లో సుమారు 450 మంది ఎస్ఐగా పోలీస్శాఖలో చేరగా, ఆ బ్యాచ్ నుంచి ప్రస్తుతం ప్రణీత్రావు ఒక్కడే డీఎస్ పీ కావడం గమనార్హం. ప్రభాకర్రావు నల్గొండ ఎస్పీగా పనిచేసిన సమయంలో బీబీనగర్ ఎస్ఐగా ఉన్న ప్రణీత్రావు సామాజిక సమీకరణ దృష్ట్యా, ఆయనకు దగ్గరయ్యారు. అనంతరం ప్రభాకర్రావు ఇంటెలిజెన్స్లోకి రావడంతో ప్రణీత్రావు సైతం ఆయనకు దగ్గరయ్యారు. అనంతరం ప్రభాకర్రావు అక్కడే చేరి, 2017లో ఇన్స్పెక్టర్గా, తర్వాత అయిదేళ్లకే డీఎస్పీగా పదోన్నతి పొందారు. విచారణ తుదిదశలోకి.. కీలక మలుపు? ఈ నెల 17 వ తేదీన మరోసారి ప్రభాకర్రావుసిట్ విచారణకు హాజరుకానున్నారు. ఆ రోజు నుంచే బాధితుల్లో కొందరిని ప్రభాకర్ రావు ముందుంచి ముఖాముఖి మాట్లాడించడానికి రంగం సిద్ధం చేసినట్టు తెలుస్తోంది.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సర్జరీ చేయించుకున్న కరీంనగర్ కలెక్టర్

తెలంగాణలో ప్రభుత్వ వైద్య వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం పెరిగేలా కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తీసుకున్న నిర్ణయం అందరికీ ఆదర్శంగా మారుతోంది. ప్రభుత్వ ఆసుపత్రిలోనే తన శస్త్రచికిత్స చేయించుకోవడమే కాదు, అక్కడి వైద్యులపై నమ్మకంతో చికిత్స పూర్తి చేయించుకోవడం ద్వారా ఆమె ప్రభుత్వ వైద్య వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంచే ప్రయత్నం చేశారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రస్తావించి, ఆమెను అభినందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివరాల్లోకి వెళితే, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కొంతకాలంగా శ్వాస సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. ఆధునిక సదుపాయాలు ఈ క్రమంలో, ఆమె నిన్న కరీంనగర్లోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. అక్కడ ఈఎన్టీ (చెవి, ముక్కు, గొంతు) విభాగానికి చెందిన నిపుణులైన వైద్యుల బృందం ఆమెకు విజయవంతంగా ఎండోస్కోపీ నేసల్ సర్జరీ, సెప్టోప్లాస్టిక్ట్ సర్జరీలను నిర్వహించింది. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉంది.ఈ విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ఎక్స్ వేదికగా స్పందించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక సదుపాయాలు, అనుభవం ఉన్న వైద్యులు ఉన్నారు. సర్కారు దవాఖానలో నాణ్యమైన వైద్య సేవలు అందుతాయన్న నమ్మకం ప్రజలందరిలో కలగాలి. ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకున్న కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి నా అభినందనలు" అని తన పోస్టులో పేర్కొన్నారు. అపోహలు తొలగిపోవచ్చు ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ సేవలను వినియోగించుకోవడం ద్వారా ప్రజల్లో వాటిపై విశ్వాసం పెరుగుతుందని, కలెక్టర్ పమేలా సత్పతి చర్య ఇందుకు నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఉన్నత స్థాయిలో ఉన్న అధికారి స్వయంగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందడం.సామాన్యులకు కూడా సర్కారు వైద్యంపై భరోసా కల్పించే దిశగా ఒక మంచి పరిణామంగా భావిస్తున్నారు.కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి తీసుకున్న ఈ చిన్న నిర్ణయం, ప్రభుత్వ వైద్య రంగంపై మంచి సందేశాన్ని ఇచ్చింది. దీనివల్ల ప్రజల్లో ప్రభుత్వ హాస్పిటళ్ల పట్ల ఉన్న అపోహలు తొలగిపోవచ్చు.


# ఫోన్ ట్యాపింగ్ కేసులో మహేశ్ గౌడ్ వాంగ్మూలం

ట్యాపింగ్ దర్యాప్తులో కీలక మలుపు: ములాఖత్కు మహేశ్ కుమార్ గౌడ్ సిద్ధం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో మరో కీలక మలుపు చోటు చేసుకుంది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ ఈకేసులో అధికారుల ముందు వాంగ్మూలం ఇవ్వనుండడం ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అధి కారుల విజ్ఞప్తి మేరకు మహేశ్ కుమార్ గౌడ్ రేపు ఉదయం 11 గంటలకు జూబ్లీ హిల్స్ ఏసీపీ కార్యాలయానికి హాజరుకానున్నారు. అక్కడ ఆయన తన ఫోన్ ట్యాపింగ్కు సంబంధించిన అనుభవాలను, సమాచారాన్ని అధి కారులకు వెల్లడించనున్నారు. గత కొంతకాలంగా ఈ కేసు వేగంగా ముందుకు సాగుతుండగా, గౌడ్ వాంగ్మూలం దర్యాప్తుకు దిశానిర్దేశం చేసే అవకాశాలు ఉన్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎన్నికల సమయంలో ట్యాపింగ్?: మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరోపణలు 2023 నవంబర్లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో మహేశ్ కుమార్ గౌడ్ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్గా బాధ్యతలు నిర్వహించారు. ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతున్న సమయంలో, ఆయన మొబైల్ ఫోన్ను అప్పటి పాలకపక్షం ట్యాప్ చేయించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలు మొదట్లో రాజకీయ ఆరోపణలుగానే చూపిం బడినప్పటికీ, ఆపై వాటిపై దర్యాప్తు ప్రారంభించడంతో అసలు విషయాలు వెలుగు చూసే అవకాశం ఏర్పడింది. ఆ సమయంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కూడా తమ సంభాషణలు గోప్యంగా బహిర్గతమయ్యాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గౌడ్ వాంగ్మూలం దర్యాప్తు సంస్థలకు విలువైన ఆధారంగా నిలవనుంది. దర్యాప్తు లోతుగా సాగుతోంది: మిగతా బాధితుల నుంచీ వివరాలు ప్రస్తుతం పీసీసీ అధ్యక్షుడిగా కొనసాగుతున్న మహేశ్ కుమార్ గౌడ్ ఇచ్చే వివరాలు ఈ కేసులో దర్యాప్తును మరింత లోతుగా కొనసాగించడానికి దోహదపడతాయని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. పోలీసుల విజ్ఞప్తి మేరకు ఆయన ఈ విచారణకు పూర్తిస్థాయిలో సహకరించేందుకు అంగీకరించినట్లు సమాచారం. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణల పై ఇప్పటికే పలువురు అను మానితులను, ఇతర బాధితులను పోలీసులు విచారించి, వారి నుంచి కూడా వివరాలు సేకరించిన విషయం విదితమే. రాజకీయ ఊగిసలాటలో కొత్త ఊపిరి ఈ వ్యవహారంతో తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ఉత్కంఠ నెలకొంది. అధికార పార్టీపై విపక్షాల విమర్శలు మళ్లీ ఊపం దుకునే సూచనలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ వర్గాలు దీనిని ప్రజాస్వామ్యంపై దాడిగా", వ్యక్తిగత స్వేచ్ఛలపై హక్కుల ఉల్లంఘనగా" అభివర్ణిస్తున్నాయి. మరోవైపు, బీజేపీ కూడా ఈ వ్యవహారాన్ని పట్టాలెక్కించి అధికారుల చర్యలను ప్రశ్నించేందుకు సిద్ధమవుతోంది. మహేశ్ కుమార్ గౌడ్ వాంగ్మూలం అనంతరం, ఈ కేసు రాజకీయ వేదికలపై మరింత వేడి రేపే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీనికి తోడు, ట్యాపింగ్ వ్యవహారంపై కొత్త ఆధారాలు బయట పడితే, ఇది పూర్తిగా కేంద్ర దర్యాప్తు సంస్థల చేతుల్లోకి వెళ్లే అవకాశాలు కూడా వున్నాయని విశ్లేషకుల అభిప్రాయం.



# తెలంగాణలో ఇంటర్ సప్లిమెంటరీ రిజల్ట్స్ విడుదల

తెలంగాణ ఇంటర్ బోర్డు నిర్వహించిన అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షల ఫలితాలను జూన్ 16న మధ్యాహ్నం 12 గంటలకు విడుదల చేశారు. ఫలితాలను ఇంటర్ బోర్డు కార్యదర్శి అధికారికంగా ప్రకటించారు. ఈ సప్లిమెంటరీ పరీక్షలు ఫెయిలైన విద్యార్థులకు తిరిగి ఉత్తీర్ణత సాధించేందుకు, అలాగే కొంతమంది విద్యార్థులకు మార్కుల ఇంప్రూవ్మెంట్ కోసం నిర్వహిస్తారు. ఉత్తీర్ణత శాతం ఈ ఏడాది విడుదలైన ఫలితాల్లో ఫస్ట్ ఇయర్లో 67.4 శాతం, సెకండ్ ఇయర్లో 50.82 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈసారి పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థుల సంఖ్య సబ్జెక్ట్ వైజ్ విద్యార్థుల మార్కుల వివరాలు బోర్డు అధికారులు అందుబాటులో ఉంచారు. ఈ మేరకు ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. పరీక్షలు రాసిన విద్యార్థులు తమ హాల్ టికెట్ నంబర్ ఎంటర్ చేసి మార్కుల మెమోలను డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఈ ఏడాది మొత్తం 4,12,724 మంది విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యారు. వీరిని విభాగాల వారీగా చూస్తే పరీక్షలకు హాజరైన విద్యార్థుల వివరాలు ఈ ఏడాది సప్లిమెంటరీ పరీక్షలకు మొత్తం 4,12,724 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఇందులో ఫస్ట్ ఇయర్ జనరల్లో 2,49,204 మంది, ఒకేషనల్లో 17,003 మంది విద్యార్థులు ఉన్నారు.



# మోదీకి ప్రవాస భారతీయుల ఘన స్వాగతం : నేడు పలు ఒప్పందాలపై సంతకాలు..



భారత ప్రధాని నరేంద్ర మోదీ సైప్రస్‌లో అడుగుపెట్టడం చారిత్రాత్మకం. రెండు దశాబ్దాలుగా ఎలాంటి ప్రధాని సైప్రస్‌కు వెళ్లకపోవడం ఈ పర్యటనకు ప్రత్యేకతను తీసుకొచ్చింది. ఈ సందర్భంగా సైప్రస్‌లో నివసిస్తున్న భారతీయులు పెద్దఎత్తున ఆయనకు స్వాగతం పలికారు. ప్రధాని మోదీ వారికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు చెప్పారు. భారత్‌సైప్రస్ మధ్య సంబంధాలు మరింత బలపడాలని మోదీ పేర్కొన్నారు. ద్వైపాక్షిక మైత్రిని అన్ని రంగాల్లో విస్తరించాలన్నది భారత్ లక్ష్యం. వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, భద్రత సహా అనేక రంగాల్లో సహకారం పెంపొందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సైప్రస్‌లోని లిమాసోల్‌లో ప్రధాని మోదీ, ఆ దేశ అధ్యక్షుడు క్రిస్టోడౌలిడెస్ కీలక సమావేశం నిర్వహించారు. రెండు దేశాల వ్యాపారవేత్తలతో భేటీ అవుతూ, ఆర్థిక భాగస్వామ్యం పై చర్చించారు. ఈ సమావేశం ద్వైపాక్షిక వాణిజ్యానికి కొత్త ఊపునిస్తోంది. బహుళ ఒప్పందాలకు సంతకాల దశ ఈ రోజు అధికారిక చర్చలు జరగనున్నాయి. పలు ఒప్పందాలకు సంతకాలు కూడా చేయనున్నారు. ఇది రెండు దేశాల సంబంధాలను తదుపరి దశకు తీసుకెళ్లనున్న దశగా భావిస్తున్నారు. అంతర్జాతీయ అంశాల్లో మద్దతుతో మోదీ సంతృప్తి సైప్రస్ పర్యటన కేవలం ద్వైపాక్షిక సంబంధాలకే కాదు, అంతర్జాతీయ అంశాల్లో మద్దతును బలపరచడానికీ దోహదం చేస్తోంది. ముఖ్యంగా టర్కీ, పాకిస్థాన్‌ల సంబంధిత అంశాల్లో భారత్‌కు సైప్రస్ అండగా నిలవడం గమనార్హం. తర్వాతి లక్ష్యం జీ7, క్రొయేషియా సైప్రస్ పర్యటన అనంతరం మోదీ కెనడాలో జీ7 సదస్సులో పాల్గొననున్నారు. ఆ తర్వాత క్రొయేషియా పర్యటనకు బయలుదేరుతారు. ఇది మోదీ విదేశీ పర్యటనలలో కీలక ఘట్టంగా నిలవనుంది.

# తగ్గిన కుటుంబాల పొదుపు.. పెరిగిన రుణాలు

వరుసగా మూడో ఆర్థిక సంవత్సరంలోనూ మన దేశంలో కుటుంబాల పొదుపు తగ్గింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో కుటుంబాల పొదుపు జీడీపీలో 18.1 శాతానికి పరిమితమైందని నివేదిక వెల్లడించింది. స్థూల దేశీయ పొదుపు 2014-15లో జీడీపీ లో 32.2 శాతంగా ఉండగా, 2023-24 నాటికి జీడీపీలో 30.7 శాతానికి పరిమితమైంది. మరోవైపు కుటుంబాల రుణాలు జీడీపీ లో 6.2 శాతానికి పెరిగాయి. గత దశాబ్ద కాలంలో చూస్తే ఇవి దాదాపు రెట్టింపయ్యాయి. వినియోగ అవసరాల కోసం ప్రజలు రుణాలపై ఆధారపడటాన్ని ఇది సూచిస్తోందని నివేదిక వెల్లడించింది. గ్రామీణ వేతనాల్లో వృద్ధి పొదుపు ధోరణులను గమనిస్తే.. గ్రామీణ ప్రాంతాలు కొంచెం మెరుగ్గా ఉన్నాయి. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ఫిబ్రవరిలో గ్రామీణ పురుష కార్మికుల వేతనాలు 6.1 వృద్ధి చెందాయి. వరుసగా నాలుగో నెలా గ్రామీణ ద్రవ్యోల్బణం కంటే ఇది అధికం. ఆహార ద్రవ్యోల్బణం తగ్గడం, సానుకూల వ్యవసాయ పరిస్థితుల నేపథ్యంలో, గ్రామీణ గిరాకీ పుంజుకోవడం కొనసాగొచ్చని నివేదిక పేర్కొంది. గ్రామీణ వినియోగదారు విశ్వాసం ఆశావహంగా ఉండగా, పట్టణ వినియోగదారు విశ్వాసం ప్రతికూలంగా ఉంది. కార్పొరేట్ వ్యయాల్లో తగ్గుదల ప్రధాన ఐటీ సంస్థల్లో ఉద్యోగ ఖర్చుల వృద్ధి 2022-23 మూడో త్రైమాసికంలో 26 కాగా, 2024-25 మూడో త్రైమాసికంలో ఇది 4 శాతానికి పరిమితం అయ్యింది. కార్పొరేట్ రంగంలో వ్యయాల హేతుబద్ధీకరణ ధోరణిని ఇది సూచిస్తోంది. 2025 ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 3.2 శాతానికి తగ్గింది. 2019 ఆగస్టు తర్వాత ఇదే అత్యల్పం. వంట నూనెలు (17.4 ), పండ్లు (13.8 ) ధరలు మాత్రమే అధికంగా కొనసాగాయి. రిజర్వాయర్‌ల్లో మంచి నీటి నిల్వలు, ఈ ఏడాది సగటు కంటే అధిక వర్షపాతం ఉండొచ్చన్న అంచనాలతో ఆహార ధరల స్థిరత్వం కొనసాగొచ్చని నివేదిక అంచనా వేసింది. ద్రవ్యోల్బణంలో భారీ తగ్గుదల ఆర్‌బీఐ కీలక రేట్ల కోతలు, ఆదాయపు పన్ను ఉపశమనం, ధరల తగ్గుదల వంటివి గిరాకీ పెరగడానికి దోహదం చేయొచ్చు. ఇండియా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, కుటుంబాల పొదుపు తగ్గుతుండడం ఆందోళనకర విషయం. రుణాలపై ఆధారపడటమూ భవిష్యత్ ఆర్థిక భద్రతపై ప్రభావం చూపించవచ్చు. సమగ్ర విధానాలతో వినియోగదారుల విశ్వాసాన్ని మెరుగుపరచడం అవసరం.




# ఈ వారం ఈక్విటీ మార్కెట్‌కు 6 ఐపీఓలు




ఈ వారం 6 కొత్త పబ్లిక్ ఇష్యూలు ఈక్విటీ మార్కెట్‌లో సందడి చేయనున్నాయి. వీటిలో ఒకటి మెయిన్ బోర్డ్ ఐపీఓ, మిగిలిన 5 సంస్థలు శీలీని విభాగంలోకి వస్తున్నాయి. ఇదే సమయంలో, గతంలో వచ్చిన ఐపీఓల షేర్లు కూడా ఈ వారం మార్కెట్‌లో లిస్టింగ్‌కి సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే ఐపీఓకు వచ్చిన మరో 5 కంపెనీల షేర్లు, ఈ వారమే స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదు కానున్నాయి. మెయిన్ బోర్డ్ ఐపీఓ స్థిరాస్తి సంస్థలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్లు, కాంట్రాక్టర్లకు నిర్మాణ సామగ్రిని సరఫరా చేస్తున్న ఏరిస్‌ఇన్‌ఫ్రా సొల్యూషన్స్ ఐపీఓ ఒక్కటే మెయిన్ బోర్డ్ ఐపీఓ. పూర్తిగా తాజా షేర్ల జారీ ద్వారా రూ.499.60 కోట్లను ఈ కంపెనీ సమీకరించబోతోంది. ఇష్యూ ఈ నెల 20న ప్రారంభం కానుంది. ఇష్యూ ధరల శ్రేణి రూ.210222. విభాగంలో రాబోతున్న ఐపీఓలు ఎస్ఎంఈ విభాగంలో పాటిల్ ఆటోమేషన్, సమయ్ ప్రాజెక్ట్ సర్వీసెస్ పబ్లిక్ ఇష్యూలు ఈనెల 1618 తేదీల్లో రాబోతున్నాయి. ఎప్పెల్‌టోన్ ఇంజినీర్స్ ఐపీఓ 17న, మాయాషీల్ వెంచర్స్ ఐపీఓ 20న ప్రారంభం కాబోతున్నాయి. ఇన్‌ఫ్లక్స్ హెల్త్‌టెక్ ఐపీఓ ఈనెల 1820 తేదీల్లో జరగనుంది. లిస్టింగ్‌కి సిద్ధమైన కంపెనీలు ఓస్వాల్ పంప్స్ ఐపీఓ ఈ నెల 17న ముగియనుండగా, ఈ షేరు 20న ఎన్ఎస్ఈ ఎమర్జ్ ప్లాట్‌ఫామ్‌పై నమోదు కానుంది. మోనోలిథిస్చ్ ఇండియా ఐపీఓ 16న ముగియనుండగా, 19న షేరు నమోదు కానుంది. అటెన్ పేపర్స్ అండ్ ఫోమ్స్ ఐపీఓ 17న ముగియనుండగా, 20న బీఎస్ఈ ఎస్ఎంఈ ప్లాట్‌ఫామ్‌పై నమోదు కానుంది. సచీరోమ్ షేరు 16న, జైనిక్ పవర్ అండ్ కేబుల్స్ 17న ఎన్ఎస్ఈ ఎమర్జ్ ప్లాట్‌ఫామ్‌పై నమోదు కానున్నాయి. ఐపీఓలో పెట్టుబడి పెట్టేముందు చదవడం అవసరం. కంపెనీ బిజినెస్ మోడల్, ఫైనాన్షియల్స్, ప్రస్తుత మార్కెట్ పరిస్థితులపై అవగాహన అవసరం. మెయిన్ బోర్డ్ ఐపీఓలతో పాటు విభాగంలోని లు కూడా వృద్ధి అవకాశాలతో కూడుకున్నవే కాని, అవి సాధారణంగా అధిక మిగులు/నష్టాలకు లోనవ్వగలవు.

# రోజుకు 2.5లక్షల మందికి అన్నప్రసాదం

ఒకరోజుకు రూ.44లక్షలు వ్యయం తిరుమల : ఏడకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం దేశవిదేశాల నుండి వస్తున్న భక్తులకు తిరుమల, తిరుపతిలో కలిపి రోజుకు సరాసరి 2.50లక్షలమంది భక్తులు అన్నప్రసాదాలను స్వీకరిస్తున్నారు. లక్షలాదిమంది భక్తులకు రుచిగా,



శుచిగా నాణ్యతతో కూడిన పదార్థాలతో అన్నప్రసాదా లను తిరుమల తిరుపతి దేవస్థానం అందిస్తోంది. భక్తుల రద్దీ, అన్నప్రసాదాలు స్వీకరిస్తున్న భక్తుల సంఖ్య కూడా పెరగడంతో అవసరమైన మేరకు దాతలైన భక్తుల కోరిక మేరకు అన్నప్రసాదం ట్రస్టు ఒకరోజు విరాళ పథకం ప్రారంభించిన విషయం విదితమే. లక్షలాదిమంది భక్తులకు ఉచిత భోజనాలు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు రుచిగా, శుచిగా అన్నప్రసాదాలు వడ్డించేందుకు దాతలు ముందుకు వస్తున్నారు. అంతేగాక పుట్టినరోజు, వివాహ వార్షికోత్స వం, ఇతరత్రా ప్రాధాన్యత రోజుల్లో దాతలైన భక్తులు తమ పేరున భక్తులకు అన్నప్రసాద వితరణ చేసే అవకాశం కల్పించారు. ఇందుకు ఒకరోజు పూర్తిగా 44లక్షలు రూపా యలు విరాళం అందించాల్సి ఉంటుంది. ఉదయం అల్పాహారం కోసం 10లక్షలు రూపాయలు, మధ్యాహ్నం భోజనం కోసం 17లక్షలు, రాత్రి భోజనం కోసం 17లక్షలు అందించి దాత లు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించవచ్చు. విరాళం అందించిన దాత పేరును మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ప్రదర్శిస్తారు. దాతలు కోరిక మేరకు వారే స్వయంగా ఒకరోజు ఇక్కడ అన్నప్ర సాద వితరణ చేయొచ్చు. తిరుమలకొండకు వచ్చిన భక్తులు ఆకలి అనేది తెలియకుండా అక్షయపాత్రలా వచ్చిన ప్రతి ఒక్క భక్తుడికి రుచిగా అన్నప్రసాదాలు మాతృశ్రీ తరిగొండ వెంగ మాంబ అన్నప్రసాదం భవనంలోనేగాక మరికొన్ని ప్రాంతాల్లో అన్నప్రసాదాలు అందిస్తున్నారు. తిరుమలలో అన్నప్రసాదాలు ప్రాంతాలు దేశవిదేశాల నుండి ఏడుకొండలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు తిరుమలలో రుచిగా, శుచిగా పలు ప్రాంతాల్లో అన్నప్రసాదాల కౌంటర్లు ఏర్పాటుచేసి పంపిణీ చేస్తున్నారు. మాతృశ్రీ వెంగమాంబ అన్నప్రసాద భవనం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ 1,2, లోని కంపార్టుమెంట్లు, వృద్ధులు, దివ్యాంగులు వేచి వుండే కాంప్లెక్స్, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన కంపార్టుమెంట్లు, ప్రధాన కల్యాణకట్టలో టీ, కాఫీ, పాలు అందిస్తున్నారు. అన్నప్రసాద భవనంలో ఉదయం 8.30గంటల నుండి 10.30గంటల వరకు చట్నీతో కలిపి ఉప్మా. పొంగళి, సేమ్యా ఉప్మా అందిస్తారు. ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు, తిరిగి సాయంత్రం 5గంటల నుండి రాత్రి 11గంటల వరకు చక్కెరపొంగలి, చట్నీ, అన్నం, కూర, సాంబారు, రసం, మజ్జిగతో భక్తులకు వడ్డిస్తున్నారు. అన్నప్రసపాదాల తయారీకి రోజుకు 14 నుండి 16.5టన్నుల బియ్యం, 6.5 టన్నుల నుండి 7.5టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు. తిరుపతిలో గోవిందరా జస్వామి ఆలయం, శ్రీనివాసం వసతిసముదా యం. విష్ణునివాసం కాంప్లెక్సు, రుయా ఆస్పత్రి, స్విమ్స్, ప్రసూతి ఆస్పత్రి, బర్డ్, ఎస్వీ యూ ఆయుర్వేద ఆస్పత్రి, తిరుచానూరులోని అన్నప్రసాద భవనంలో భక్తులకు ఉచితంగా అన్నప్రసాదాలు అందిస్తున్నారు.



# పాక్ కు సింధు నీళ్లు అందకుండా భారత్ మరో వ్యూహం

సింధు జలాల వినియోగంలో భారత్ కీలక నిర్ణయం తీసుకుంది. భారత ప్రభుత్వం సింధు జలాలను పూర్తిస్థాయిలో వినియోగించుకునే దిశగా కీలక చర్యలు చేపట్టింది. జమ్మూకశ్మీర్‌లోని అదనపు జలాలను పంజాబ్, హర్యానా, రాజస్థాన్ రాష్ట్రాలకు తరలించేందుకు 113 కిలోమీటర్ల పొడవైన కాలువను నిర్మించాలని యోచిస్తోంది. ఈ ప్రాజెక్టు సాధ్యాసాధ్యాల అధ్యయనాన్ని ప్రారంభించింది. తూర్పు నదులైన రావి, బియాస్, సట్లెజ్ నదుల పూర్తి వినియోగంతో పాటు, సింధు జలాల ఒప్పందం ప్రకారం పశ్చిమ నదులైన సింధు, జీలం, చీనాబ్ నదుల నుంచి భారత్‌కు కేటాయించిన వాటాను సంపూర్ణంగా వాడుకోవాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. నదులతో అనుసంధానించే ఫలితంగా పాకిస్థాన్‌కు వెళ్లే అదనపు నీటి ప్రవాహం గణనీయంగా తగ్గనుంది. జమ్మూకశ్మీర్‌లోని కథువా జిల్లాలో అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న బహుళార్థ సాధక ప్రాజెక్టును (జలవిద్యుత్, సాగునీరు, తాగునీరు) కూడా పునరుద్ధరించాలని కేంద్రం నిర్ణయించింది. చీనాబ్ నదిని రావిబియాస్‌సట్లెజ్ నదులతో అనుసంధానించే ఈ ప్రతిపాదిత కాలువ, ఇప్పటికే ఉన్న కాలువ నిర్మాణాలను జమ్మూ, పంజాబ్, హర్యానా, రాజస్థాన్‌లలోని 13 ప్రాంతాలలో కలుపుతుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. దీని ద్వారా ఇందిరా గాంధీ కాలువ కు (సట్లెజ్‌బియాస్) నీటిని చేరవేయనున్నారు. ఈ పరిణామాలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ, రాబోయే మూడేళ్లలో సింధు జలాలను కాలువల ద్వారా రాజస్థాన్‌లోని శ్రీ గంగానగర్‌కు తీసుకువెళ్తాం. దీనివల్ల దేశంలోని పెద్ద విస్తీర్ణంలో సాగునీటి సౌకర్యాలు మెరుగుపడతాయి, అదే సమయంలో పాకిస్థాన్ ప్రతి నీటి బొట్టు కోసం అల్లాడుతుంది" అని అన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత 1960 నాటి సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన నేపథ్యంలో, చీనాబ్ నదిపై ఉన్న బగ్లిహార్, సలాల్ జలవిద్యుత్ ప్రాజెక్టు ల జలాశయాల పూడికతీత వంటి స్వల్పకాలిక చర్యలతో పాటు ఈ దీర్ఘకాలిక ప్రాజెక్టులను కూడా ప్రభుత్వం చేపడుతోంది. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న పాకల్ దుల్ (1000 మెగావాట్లు), రాట్లే (850 మెగావాట్లు), కిరు (624 మెగావాట్లు), క్వార్ (540 మెగావాట్లు) వంటి జలవిద్యుత్ ప్రాజెక్టులను వేగవంతం చేయడం ద్వారా కూడా సింధు జలాలను మరింతగా వినియోగించుకోవాలని భారత్ భావిస్తోంది.

# ఇజ్రాయెల్‌పై అణుబాంబు వర్షం కురిపిస్తాం: ఇరాన్ జనరల్



ఇరాన్‌పై అణుదాడి జరిగితే పాకిస్థాన్ చూస్తూ ఊరుకోదన్న ఇరాన్ జనరల్ రెజాయి ఇస్లామాబాద్ నుంచి తమకు ఈ మేరకు హామీ లభించిందన్న రెజాయి ఇస్లామిక్ ఆర్మీ ఏర్పాటు చేయాలని ప్రతిపాదన ఇరాన్‌పై ఇజ్రాయెల్ ఒకవేళ అణుదాడికి పాల్పడితే, పాకిస్థాన్ తక్షణమే రంగంలోకి దిగి ఇజ్రాయెల్‌పై అణుబాంబుతో విరుచుకుపడుతుందని ఇరాన్‌కు చెందిన సీనియర్ సైనిక అధికారి ఒకరు సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రభుత్వ ఆధీనంలోని ఒక టెలివిజన్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) జనరల్ మొహసిన్ రెజాయి ఈ కీలక విషయాన్ని వెల్లడించారు. పాకిస్థాన్ నుంచి మాకు స్పష్టమైన హామీ లభించింది ఒకవేళ ఇజ్రాయెల్ మా దేశంపై అణుదాడికి తెగబడితే, ఇస్లామాబాద్ కూడా టెల్ అవీవ్‌పై అణుబాంబును ప్రయోగిస్తుందని పాకిస్థాన్ నుంచి మాకు స్పష్టమైన హామీ లభించింది" అని ఇరాన్ జాతీయ భద్రతా మండలిలో సభ్యుడు కూడా అయిన మొహసిన్ రెజాయి తెలిపారు. ఆయన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ఒక సమష్టి ఇస్లామిక్ ఆర్మీ ఏర్పాటుఅంతేకాకుండా, తుర్కియే, సౌదీ అరేబియా, పాకిస్థాన్ వంటి దేశాలతో కలిసి ఒక సమష్టి ఇస్లామిక్ ఆర్మీని ఏర్పాటు చేయాలని కూడా మొహసిన్ రెజాయి ప్రతిపాదించారు. అయితే, ఇరాన్ యూనిఫామ్ ధరించడానికి ఆయా దేశాలు ప్రస్తుతం సుముఖంగా లేవని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ దేశాల్లో ఏ ఒక్కటైనా ఈ ప్రతిపాదనకు అంగీకారం తెలిపితే, రాత్రికి రాత్రే ఈ ప్రాంతంలో బలాబలాలు పూర్తిగా మారిపోతాయని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్ పరిణామాలు పాకిస్థాన్ ప్రకటనపై అధికారిక నిర్ధారణ అవసరం. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య అణు ముప్పు తీవ్ర స్థాయికి చేరినట్లు సంకేతాలు. ఇస్లామిక్ దేశాల భాగస్వామ్యం భవిష్యత్‌లో మార్గదర్శక భూమిక పోషించే అవకాశం.

## శ్రీహరికోటలో ఉగ్రవాదులు ఉన్నారంటూ బెదిరింపు

తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని ప్రఖ్యాత అంతరిక్ష పరిశోధనా కేంద్రం సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) కు ఆదివారం అర్ధరాత్రి వచ్చిన బాంబు బెదిరింపు ఫోన్ కాల్ తీవ్ర కలకలం రేపింది. తమిళనాడు కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు వచ్చిన కాల్‌లో, షార్‌లో తీవ్రవాదులుప్రవేశించారని, బాంబులుపెట్టారని, తీవ్రవాదులుఉన్నారనిచెప్పారు. దీంతోఅధికారులు వెంటనే స్పందించి భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేశారు. వారు సోమవారం తెల్లవారుజాము నుంచి షార్ పరిసరాల్లో తనిఖీలు చేపట్టారు. సీఐఎస్ఎఫ్ బలగాలు బృందాలుగా ఏర్పడి షార్ చుట్టుపక్కల గాలించారు. నెల్లూరు జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. సముద్ర మార్గాల్లో కోస్టల్ గార్డ్స్ కూడా తనిఖీలు చేశారు. స్థానిక పోలీసులు షార్ మొదటి గేటు, ఉద్యోగుల కాలనీలో విస్తృతంగా తనిఖీలు చేశారు. షార్‌లో బాంబులు పెట్టారని, తీవ్రవాదులు ఉన్నారని ఫోన్ రావడంతో ఏం చేయాలోఅర్థం కాని పరిస్థితి నెలకొంది. లోపలికి వెళ్లేందుకు ఇది నిజమైన బెదిరింపా లేక ఎవరైనా కావాలని చేశారా అని అధికారులు ఆందోళన చెందారు. షార్ చుట్టూ నీరు ఉంది. లోపలికి వెళ్లేందుకు ఒకే ఒక మార్గం ఉంది. షార్‌లో దాదాపు రెండు వేల మంది సీఐఎస్ఎఫ్ జవాన్లు ఉన్నారు. వారంతా అడవులను జల్లెడ పడుతున్నారు. కంట్రోల్ రూమ్స్, కాలనీలను కూడా తనిఖీ చేస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరుగుతుందా అని భయపడుతూ సీఐఎస్ఎఫ్ జవాన్లు పెద్ద ఎత్తున అడవుల్లో కూంబింగ్ చేశారు. అయితే చివరికి ఇది ఆకతాయిల ఫోన్ కాల్‌గా తేల్చారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కేసు నమోదు ఈ బెదిరింపు ఫోన్ కాల్‌పై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ కాల్ అంశంపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, బెదిరింపు కాల్స్ చేసిన వారిని గుర్తించేందుకు దర్యాప్తు చేస్తున్నారు. టవర్ లొకేషన్ తో పాటూ టెక్నాలజీని ఉపయోగించి ఫోన్ చేసింది ఎవరో తేల్చే పనిలో ఉన్నారు.

# ప్రయాణికుల ఫోన్ నంబర్లే అత్యవసర సమాచారం



గుజరాత్‌లోని అహ్మదాబాద్ లో ఇటీవల చోటుచేసుకున్న ఘోర విమాన ప్రమాదం దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు వేగంగా కొనసాగినప్పటికీ, ప్రయాణికుల బంధువులకు సమాచారం అందించడంలో అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ జాప్యం వెనుక అనేక కారకాలు పనిచేశాయి. ఎమర్జెన్సీ కాంటాక్ట్ విషయంలో ప్రయాణికుల నిర్లక్ష్యం విమాన ప్రయాణానికి టికెట్ బుకింగ్ సమయంలో ఎమర్జెన్సీ కాంటాక్ట్ నెంబర్ ఇవ్వాల్సిన అవసరం ఉంటుంది. ప్రమాదం జరిగిన వెంటనే అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. ఈ విషాద వార్తను ప్రయాణికుల ఆత్మీయులకు అందించేందుకు ప్రయత్నించారు. అయితే, ఎమర్జెన్సీ కాంటాక్ట్ నెంబర్ విషయంలో ప్రయాణికులు నిర్లక్ష్యం వహించడంతో అధికారులకు ఊహించని సవాలు ఎదురైంది. ప్రయాణికులలో 70 శాతం మంది తమ సొంత నెంబర్లనే ఎమర్జెన్సీ కాంటాక్ట్ నెంబర్లుగా పేర్కొనడంతో తాము ఫోన్ చేసినపుడు స్విచ్ ఆఫ్ వచ్చాయని అహ్మదాబాద్ విమానాశ్రయం సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ప్రమాద సమయంలో సమాచారాన్ని అందించడంలో తలెత్తిన సమస్యలు విమాన ప్రమాదంలో ప్రయాణికుల ఫోన్లు ధ్వంసమవడం, స్విచ్ ఆఫ్ కావడం వంటి పరిస్థితులు ఎదురయ్యాయి. అందువల్ల, అధికారులు చేసిన ఫోన్ కాల్స్‌కి స్పందన రాలేదు. వారి కుటుంబ సభ్యులను తక్షణమే సంప్రదించడం కష్టంగా మారిందని వివరించారు. స్థానిక యంత్రాంగం సహకారంతో సమాచారం ప్రసారం ఈ తీవ్ర సంక్షోభ పరిస్థితిని ఎదుర్కోవడానికి అధికారులు స్థానిక యంత్రాంగాన్ని రంగంలోకి దించారు. చాలా కుటుంబాలు ప్రమాద వార్త తెలుసుకుని స్వయంగా ముందుకు రాగా, మిగిలిన వారిని గుర్తించడానికి స్థానిక యంత్రాంగం సహాయం తీసుకున్నామని సదరు అధికారి పేర్కొన్నారు. కలెక్టర్ల ద్వారా ప్రయాణికులు ఇచ్చిన చిరునామాలకు వెళ్లి వారి బంధువులకు సమాచారం అందించినట్లు తెలిపారు. డీఎన్ఏ పరీక్షల ద్వారా మృతదేహాల గుర్తింపు ప్రమాదంలో దెబ్బతిన్న మృతదేహాలను గుర్తించడంలో డీఎన్ఏ పరీక్షలు కీలకంగా నిలిచాయి. డీఎన్ఏ మ్యాచింగ్ ద్వారా ఇప్పటివరకు 80 మంది మృతదేహాలను గుర్తించామని, అందులో 33 మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించామని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. మిగతా మృతదేహాల కోసం ఇంకా పరీక్షలు కొనసాగుతున్నాయి.

# ముస్లిం దేశాలపై ఇజ్రాయెల్ యుద్ధం?

ఇజ్రాయెల్ ఇరాన్ యుద్ధం పీక్స్ కు చేరింది. మూడు రోజులుగా సాగుతున్న ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ అతలాకుతలం అవుతోంది. ఇరాన్ కు చెందిన కీలక సైన్యాధికారులు, అణు శాస్త్రవేత్తలు మృతి చెందారు. ఇరాన్ లోని టెహ్రాన్ లక్ష్యంగా యుద్ధ విమానాలు, మిస్సైల్స్ తో ఇజ్రాయెల్ దాడులు చేసింది. ఇరాన్ లోని చమురు శుద్ధి కేంద్రాలు, సహజ వాయువు నిక్షేపాలను ఇజ్రాయెల్ క్షిపణులు ధ్వంసం చేశాయి. ఈ మేరకు కాంగన్ లోని సౌత్ పోర్ట్ సిటీ వద్ద గల సౌత్ పార్స్ చమురు శుద్ధి కేంద్రం పూర్తిగా ధ్వంసం అయింది. అయితే ఇరాన్ పై ఇజ్రాయెల్ దాడులు చేస్తున్న నేపథ్యంలో పాకిస్థాన్ వెన్నులో వణుకు మొదలైంది. ముస్లిం దేశాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ క్రుసేడ్ ప్రకటించింది. ముస్లిం దేశాలపై యుద్ధంగా భావించవచ్చు. ఇప్పటికే ముస్లిం దేశాలైన గాజా, లెబనాన్, సిరియా, యెమెన్, ఇరాన్ లపై ఇజ్రాయెల్ దాడులు చేసింది. ఇక మిగిలింది పాకిస్థాన్ కావడంతో ఆ దేశం అప్రమత్తం అయింది. ఇజ్రాయెల్ భారత్ మధ్య కుదిరిన మిలిటరీ అవగాహన ఒప్పందాలు ఇటీవల పాకిస్థాన్ పార్లమెంట్ లో ఆ దేశ ఎంపీ అసద్ క్వైజర్ ఇదే విషయాన్ని లేవనెత్తారు. ఇజ్రాయెల్ ముస్లిం దేశాలపై దాడులు చేస్తోందని.. నెక్స్ట్ టార్గెట్ పాకిస్థాన్ అని తేల్చారు. ఇజ్రాయెల్ భారత్ మధ్య కుదిరిన మిలిటరీ అవగాహన ఒప్పందాలు పాకిస్థాన్ కు మరింత ప్రమాదం అని స్పష్టం చేశారు. ఆయన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. ఇజ్రాయెల్ భారత్ మైత్రితో పాకిస్థాన్ కు పెను ముప్పు ఉందని పాకిస్థాన్ ఎంపీ అసద్ క్వైజర్ అభిప్రాయపడ్డారు. ఇరాన్ తో పాకిస్థాన్ 1200 కిలోమీటర్లు సరిహద్దు కలిగి ఉందని దీంతో ఇజ్రాయెల్ తర్వాతి టార్గెట్ పాకిస్థాన్ అని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల భారత్ పాకిస్థాన్ యుద్ధంలో భారత్ వినియోగించిన డ్రోన్ లు ఇజ్రాయెల్ నుంచి కొనుగోలు చేసినవేనని ఆయన అన్నారు. అల్లా కరుణించి పాకిస్థాన్ ను కాపాడాలని పార్లమెంట్ వేదికగా ఎంపీ అసద్ క్వైజర్ వేడుకోవడం సంచలనంగా మారింది.

# ఇరాన్ సరిహద్దుల గుండా భారత్ కు రానున్న విద్యార్థులు

ఇజ్రాయెల్‌ఇరాన్ మధ్య యుద్ధం ముదురుతోంది. ఇరాన్ పై క్షిపణి దాడులతో ఇజ్రాయెల్ ప్రారంభించిన యుద్ధం ప్రతీకార దాడులతో రోజురోజుకీ తీవ్రమవుతోంది. దీంతో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటున్నాయి. భారత్ కు మిత్రదేశాలైన ఇజ్రాయెల్‌ఇరాన్ ఇలా యుద్ధంలోకి దిగడంతో కేంద్రానికి సైతం ఏం చేయాలో తెలియని పరిస్థితి. దీంతో దౌత్య మార్గాల్లో, చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని ఇరు దేశాల్నీ కోరింది. అదే సమయంలో ఇరు దేశాల్లో ఉన్న భారతీయులకు ఇబ్బందులు తప్పడం లేదు. ముఖ్యంగా ఇరాన్ లో భారీ సంఖ్యలో ఉన్న భారతీయ విద్యార్థులు యుద్ధం కారణంగా అక్కడ చిక్కుకుపోయారు. వీరిని సురక్షితంగా ఉండాల్సిందిగా అక్కడి భారత ఎంబసీ పలు విజ్ఞప్తులు చేస్తున్నా పరిస్థితులు పూర్తిగా విషమిస్తే ఏం చేయాలన్న దానిపై ముందస్తు జాగ్రత్తలు ప్రారంభించింది. ఇందులో భాగంగా భారతీయ విద్యార్థులు సురక్షితంగా భూసరిహద్దులు దాటేలా అనుమతించాలని ఇరాన్ ను కేంద్రం కోరింది. దీనికి ఇరాన్ కూడా సానుకూలంగా స్పందించింది. ఇరాన్ లో 1500 మందికి పైగా మన విద్యార్థులుఇప్పటికే ఇజ్రాయెల్ దాడులతో ఇరాన్ తమ గగనతలాన్ని మూసేసింది. దీంతో భారతీయ విద్యార్థుల్ని వాయు మార్గంలో స్వదేశానికి తీసుకురావడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో భూసరిహద్దుల్ని తెరిచి వారిని క్షేమంగా తమ దేశం



దాటేలా చూడాలని భారత్ కోరుతోంది. దీనికి ఇరాన్ అంగీకరించడంతో ఇవాళ్టి నుంచి సరిహద్దుల గుండా భారతీయ విద్యార్థుల్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా బయటికి అనుమతించబోతున్నారు. ఇరాన్ కు భారత్ కు చెందిన 1500 మందికి పైగా విద్యార్థులున్నారు. ప్రయాణానికి అవసరమైన ఏర్పాట్లు ప్రస్తుత పరిస్థితి, దేశంలోని విమానాశ్రయాల మూసివేత, అలాగే అనేక రాజకీయ మిషన్లు తమ దౌత్యవేత్తలను, జాతీయులను విదేశాలకు బదిలీ చేయమని భారత్ చేసిన అభ్యర్థనల దృష్ట్యా, అన్ని భూ సరిహద్దులు దాటడానికి తెరిచి ఉన్నాయని ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చీ ప్రకటించారు. ఇందుకోసం సరిహద్దులు దాటే వ్యక్తుల పేర్లు, పాస్‌పోర్ట్ నంబర్లు, వాహన వివరాలను జనరల్ ప్రోటోకాల్ విభాగానికి ఇవ్వాలని భారత్ ను కోరారు. దౌత్యవేత్తలతో పాటు ఇతర పౌరుల సురక్షిత ప్రయాణానికి అవసరమైన ఏర్పాట్లు చేయడానికి ప్రయాణ సమయం, ఆ వ్యక్తి దేశం నుండి నిష్క్రమించడానికి కావలసిన సరిహద్దు వివరాలు కూడా కోరారు. టెహ్రాన్‌లోని ఇండియన్ ఎంబసీ విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించింది. రాయబార కార్యాలయం హెల్ప్‌లైన్ నంబర్లు, టెలిగ్రామ్ లింక్ ద్వారా నిరంతరం విద్యార్థులతో సంప్రదింపులో ఉంది. ఇరాన్‌లోని అన్ని వైద్య విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులు భయభ్రాంతులకు లోనవుతున్నారు. తరగతులు నిలిపివేయబడ్డాయి. ఇంటర్నెట్ కనెక్షన్ నెమ్మదిగా ఉండటంతో, కుటుంబ సభ్యులతో సంప్రదింపులు కష్టంగా మారాయి. అలాగే భారతీయ పౌరుల కోసం రాయబార కార్యాలయం అత్యవసర హెల్ప్ లైన్ నెంబర్లను ఇచ్చింది.

వార్త

ఎంత గొప్పగా జీవించావో నీ చేతులు చెప్పాలి.. ఎంత గొప్పగా మరణించావో ఇతరులు చెప్పాలి "


- మహాత్మా గాంధీ

## భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్న డేల్ స్టెయిన్!




ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో దక్షిణాఫ్రికా జట్టు ఘన విజయం సాధించింది. ఈ అరుదైన గెలుపుతో ప్రపంచ వ్యాప్తంగా అభిమానం గెలిచింది. దేశం తరఫున ఇదొక చారిత్రక ఘట్టంగా నిలిచింది. ఈ విజయాన్ని చూసిన డేల్ స్టెయిన్ తట్టుకోలేకపోయారు. లైవ్ టెలికాస్ట్‌లోనే ఆయన కన్నీళ్లు పెట్టుకున్నారు. దక్షిణాఫ్రికా క్యాప్‌ను చేతిలో పట్టుకుని భావోద్వేగానికి లోనయ్యారు. ఒక్క మాట మాట్లాడలేక మౌనంగా కూర్చున్నారు. విజయం వెనుక ఉన్న బాధ్యత స్టెయిన్ తన కెరీర్ మొత్తం జట్టుకు మూలస్తంభంగా నిలిచారు. కానీ తన ఆట జీవితంలో టెస్ట్ ఛాంపియన్‌షిప్ గెలిచే అవకాశం రాలేదు. ఇప్పుడా గెలుపు వచ్చిందనగానే, ఓ ఆటగాడిగా ఆయన గుండె లోతుల్లోకి వెళ్లిన భావాలు వెలువడ్డాయి. డేల్ స్టెయిన్ 93 టెస్ట్ మ్యాచ్‌ల్లో 439 వికెట్లు తీసి చరిత్ర సృష్టించారు. దక్షిణాఫ్రికా తరఫున టెస్టుల్లో అతిపెద్ద బౌలింగ్ రికార్డు ఆయన పేరుపై ఉంది. 2021లో అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్ అయ్యారు. స్టెయిన్ కన్నీళ్లు వైరల్ ప్రస్తుతం ఆయన రియాక్షన్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. అభిమానులు ఆయన స్పందనను చూస్తూ గర్వంగా ఫీల్ అవుతున్నారు. ఇది కేవలం విజయం కాదని, ఓ జాతీయ గౌరవానికి ప్రతీక అని చెబుతున్నారు. స్టెయిన్ కన్నీళ్లు చూపించిన భావోద్వేగం క్రికెట్ వెనుకున్న త్యాగాలను గుర్తు చేస్తోంది. ఆటగాడిగా కాక, దేశభక్తితో కూడిన వ్యక్తిగా ఆయనను చూస్తున్నారు. ఇది క్రీడా ప్రపంచానికి ఒక హృద్యమైన సందేశమయ్యింది.

## బాడీబిల్డింగ్ చాంపియన్‌షిప్‌లో చరిత్ర సృష్టించిన హిలాంగ్ యాజిక్



భూటాన్ వేదికగా జరిగిన దక్షిణాసియా బాడీ బిల్డింగ్ అండ్ ఫిజిక్ స్పోర్ట్స్ చాంపియన్‌షిప్ లో అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన హిలాంగ్ యాజిక్ స్వర్ణపతకం సాధించారు. ఆమె మహిళల మోడల్ ఫిజిక్(155 సెం.మీ వరకు) విభాగంలో స్వర్ణ పతకం, మరొక విభాగంలో రజత పతకం సాధించారు. అరుణాచల్ ప్రదేశ్ నుంచి ఈ ఘనత సాధించిన మొదటి మహిళా అథ్లెట్ హిలాంగ్ యాజిక్. ఒక అంతర్జాతీయ టోర్నమెంట్‌లో ఫిజిక్ స్పోర్ట్స్‌లో అరుణాచల్ నుంచి స్వర్ణ పతకం సాధించిన తొలి అథ్లెట్ కూడా. ఈ ఛాంపియన్‌షిప్ జూన్ 11 నుంచి 15 వరకు థింపూలో జరిగింది. బాడీ బిల్డింగ్‌లో స్వర్ణ పతకం సాధించిన హిలాంగ్ యాజిక్‌ను అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ ప్రశంసించారు. ఫిజిక్ స్పోర్ట్స్ అరుణాచల్ సీఎం ఎక్స్ వేదికగా ట్వీట్ చేస్తూ భూటాన్‌లోని థింపూలో జరిగిన 15వ దక్షిణాసియా బాడీ బిల్డింగ్ అండ్ ఫిజిక్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ 2025లో హిలాంగ్ యాజిక్ అద్భుతమైన ప్రదర్శన చేశారు. ఆమె స్వర్ణ పతకం, రజత పతకం గెలిచ ఫిజిక్ స్పోర్ట్స్‌లో అంతర్జాతీయ స్థాయిలో స్వర్ణ పతకం సాధించి అరుణాచల్ నుంచి వచ్చిన మొదటి మహిళగా గౌరవం పొందారు. ఆమె నిజంగా మహిళలందరికీ ఒక ఆదర్శం. హిలాంగ్ యాజిక్ పట్టుదల, క్రమశిక్షణ, సంకల్పం అరుణాచల్ ప్రదేశ్‌కు, దేశం మొత్తానికి గర్వించదగిన కొత్త అధ్యాయాన్ని లిఖించాయి. హిలాంగ్, మీకు మరిన్ని శక్తులు లభించుగాక. అని అరుణాచల్ ప్రదేశ్ సీఎం పేర్కొన్నారు. అభినందనలు హిలాంగ్ యాజిక్‌ను కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు కూడా ఎంతగానో ప్రశంసించి ఆమెకు అభినందనలు తెలిపారు. కిరణ్ రిజిజు తన అధికారిక ఎక్స్ ఖాతా నుంచి ట్వీట్ చేస్తూ.."భూటాన్‌లోని థింపూలో జరిగిన 15వ దక్షిణాసియా బాడీ బిల్డింగ్ అండ్ ఫిజిక్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ 2025లో భారత్‌కు చెందిన హిలాంగ్ యాజిక్ ఒక స్వర్ణ పతకం, ఒక రజత పతకం గెలుచుకోవడం నాకు చాలా సంతోషంగా ఉంది. అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన హిలాంగ్ యాజిక్ చరిత్ర సృష్టించారు. హిలాంగ్ యాజిక్‌కు నా హృదయపూర్వక అభినందనలు" అని పేర్కొన్నారు. కాగా, సౌత్ ఏషియన్ బాడీబిల్డింగ్ అండ్ ఫిజిక్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్‌ను భూటాన్ బాడీబిల్డింగ్ అసోసియేషన్ నిర్వహించింది.

## ధనుష్ ఖాతాలో మరో హిట్ పడినట్టేనా?

శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతున్న కుబేర సినిమా విడుదల తేదీ దగ్గరపడుతోంది. జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా ఇప్పటికే ప్రచార కార్యక్రమాలతో దుమ్మురేపుతోంది. ధనుష్, నాగార్జున, రష్మిక మందన్నాకీలకపాత్రలుపోషిస్తున్నారు. హైదరాబాద్‌లో జరిగిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో దర్శకధీరుడు రాజమౌళి ట్రైలర్‌ని విడుదల చేశారు. ట్రైలర్ ఆసక్తికరంగా ఉండటంతో సినిమాపై హైప్ మరింత పెరిగింది. ఈ ట్రైలర్‌లో డబ్బు, పవర్ చుట్టూ తిరిగే కథాంశం స్పష్టంగా




కనిపించింది. కథని పూర్తిగా సస్పెన్స్ కోణంలో నడిపినట్లు ట్రైలర్ చెబుతోంది. విజువల్స్ పక్కాగా ఉండగా, ఫ్రేములన్నీ ఇంటెన్స్‌గా కనిపిస్తున్నాయి.కుబేర్ర సినిమా తెలుగు తో పాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. హై బడ్జెట్‌తో, అద్భుతమైన టెక్నికల్ విలువలతో సినిమా తెరకెక్కింది.

## ఇంగ్లండ్‌భారత్ టెస్ట్ సిరీస్ పేరు మార్పుపై సచిన్ విజ్ఞప్తి



ఇంగ్లండ్‌భారత్ టెస్ట్ సిరీస్ పేరు మార్పుపై సచిన్ విజ్ఞప్తి భారత క్రికెట్ చరిత్రలో విశిష్ట స్థానం ఉన్న పటౌడీ ట్రోఫీ గురించి భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లండ్ పర్యటనలో భారత క్రికెట్ జట్టు 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. మొదటి టెస్ట్ మ్యాచ్ జూన్ 20న లీడ్స్‌లో జరగనుంది. అయితే అంతకు ముందు ట్రోఫీ పేరు మార్పుకు సంబంధించి వివాదం ఇంకా సర్దుమణగడం లేదు. ఈసీబీ(ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు), బీసీసీఐ ట్రోఫీ పేరును పటౌడీ ట్రోఫీ నుంచి ఆండర్సన్‌టెండూల్కర్ ట్రోఫీగా మార్చనున్నట్లు ప్రకటించాయి. అయితే దీనిని చాలా మంది వ్యతిరేకించారు. సునీల్ గవాస్కర్ కూడా దీనికి వ్యతిరేకంగా గళం విప్పిన వారిలో ఉన్నారు. అధికారులతో ఇప్పుడు స్వయంగా సచిన్ టెండూల్కర్ ఈ విషయమై ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు, భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు అధికారులతో మాట్లాడారు. సచిన్ టెండూల్కర్ బీసీసీఐ, ఈసీబీ అధికారులతో మాట్లాడి పటౌడీ వారసత్వం ఈ సిరీస్‌తో ముడిపడి ఉండేలా చూసుకోవాలని అభ్యర్థించారు. క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం, సచిన్ టెండూల్కర్ ఈ అప్పీల్ చేయగా, ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు కూడా దీనిని సీరియస్‌గా తీసుకుంది. ఐసీసీ ఛైర్‌పర్సన్ జై షా స్వయంగా ఈ విషయమై ఈసీబీ అధికారులతో మాట్లాడారు. ఇండియాఇంగ్లండ్ సిరీస్‌లో పటౌడీ వారసత్వంతో ఎటువంటి రాజీ పడకుండా చూసుకోవాలని ఆయన కోరారు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025 ఫైనల్‌ను దక్షిణాఫ్రికా గెలుచుకుంది. లార్డ్స్‌లో జరిగిన ఈ టైటిల్ పోరులో ఆస్ట్రేలియా ఓడిపోయింది. ఎలాంటి ప్రకటన ఈ ఫైనల్ తర్వాత ఇండియాఇంగ్లండ్ టెస్ట్ సిరీస్ పేరు మార్చే వేడుక జరగాల్సి ఉండగా అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం కారణంగా దానిని వాయిదా వేశారు. భారత్‌లో జరిగిన విమాన ప్రమాదం కారణంగా ప్రస్తుతం దీనిపై ఎలాంటి ప్రకటన చేయడం లేదని ఈసీబీ తెలిపింది. భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య జరిగే ద్వైపాక్షిక సిరీస్ పేరును 2007లో పటౌడీ ట్రోఫీగా మార్చారు. భారత క్రికెట్‌కు 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పటౌడీ రాజకుటుంబానికి గౌరవార్థం ఎంసీసీ (మేరిల్‌బోన్ క్రికెట్ క్లబ్) ఈ నిర్ణయం తీసుకుంది. ఇఫ్తిఖార్ అలీ ఖాన్ పటౌడీ భారత్, ఇంగ్లండ్ రెండు దేశాలకు ప్రాతినిధ్యం వహించిన ఏకైక క్రికెటర్. అతని కుమారుడు మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ కూడా భారత జట్టు కెప్టెన్‌గా ఉన్నారు. ఈ ఏడాది నుంచి ఈసీబీ ఈ సిరీస్ పేరును ఆండర్సన్ టెండూల్కర్ ట్రోఫీగా మార్చాలని కోరుకుంది. ఈ సమాచారం పటౌడీ కుటుంబానికి కూడా తెలియజేయబడింది. అయితే వారు కూడా ఈ నిర్ణయంతో సంతృప్తి చెందలేదని తెలిసింది.

## రాజాసాబ్ టీజర్..ప్రభాస్ లుక్‌కి అభిమానులు ఫిదా!




ప్రభాస్ అభిమానులకు శుభవార్త! ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న రాజాసాబ్ సినిమా టీజర్ విడుదలైంది. క్రేజీ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో, ప్రభాస్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న ఈ సినిమా కామెడీ హారర్ జానర్‌కు చెందింది. ఈ టీజర్ విడుదలైనప్పటి నుండి సోషల్ మీడియాలో భారీ స్థాయిలో వైరల్ అవుతోంది. టీజర్‌లో ప్రభాస్ వింటేజ్ లుక్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. పాత ప్రభాస్‌ను చూసిన అనుభూతిని ఈ లుక్ అందిస్తుందని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నవ్వు తెప్పించే సంభాషణలు, హారర్ ఎలివేషన్స్‌తో టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ఇది సినిమాపై అంచనాలను మరింత పెంచింది. రాజాసాబ్ చిత్ర విశేషాలు పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రంలో, రెబల్ స్టార్ ప్రభాస్ సరసన ముగ్గురు కథానాయికలు నటిస్తున్నారు. వారిలో నిధి అగర్వాల్, మాళవిక మోహన్, రిద్ధి కుమార్ ఉన్నారు. ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తున్నారు. టీజర్‌లో హారర్ ఎలివేషన్స్ సన్నివేశాలకు థమన్ అందించిన నేపథ్య సంగీతం అద్భుతంగా ఉందని అభిమానులు ప్రశంసిస్తున్నారు. థియేటర్లలో ఈ మ్యూజిక్ మరింత ప్రత్యేకంగా ఉంటుందని, సినిమాకు ఇది ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రభాస్ క్రేజ్, అంచనాలు ఇటీవలే సలార్ తో భారీ విజయాన్ని అందుకున్న ప్రభాస్, ప్రస్తుతం అత్యంత ప్రతిష్టాత్మకమైన 'కల్కి తిదీ 2898 చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో, రాజాసాబ్ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. వరుస హిట్ల తర్వాత ప్రభాస్ నటించిన ఈ కామెడీ హారర్ చిత్రం, ఆయన అభిమానులకు కొత్త అనుభూతిని అందిస్తుందని భావిస్తున్నారు. తాజాగా విడుదలైన టీజర్ ఈ అంచనాలను అందుకునేలానే ఉంది. మారుతి దర్శకత్వం, ప్రభాస్ నటన, మరియు థమన్ సంగీతం సినిమా విజయానికి దోహదపడతాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి. రాజాసాబ్ టీజర్‌తో అభిమానుల ఉత్సాహం రెట్టింపు అయ్యిందని చెప్పవచ్చు. విడుదల తేదీ రాజాసాబ్ సినిమా డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా కోసం ప్రభాస్ అభిమానులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు.


## ఆ క్రికెటర్ చెప్పిన మాట నిజమయ్యేనా. కరుణ్ నాయర్ కెరీర్ పై సందిగ్ధత

కర్ణాటకకు చెందిన టెస్టు క్రికెటర్ కరుణ్ నాయర్ మళ్లీ జాతీయ జట్టులోకి అడుగుపెట్టడం క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురి చేసింది. దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత అతను టెస్ట్ జట్టులోకి తిరిగొచ్చిన నేపథ్యంలో, తన సుదీర్ఘ ప్రయాణంలో ఎదురైన ఓ ఆసక్తికర సంఘటనను ఇటీవల జరిగిన ఓ ఇంటర్వ్యూలో అతను పంచుకున్నాడు. నాకు ఇప్పటికీ గుర్తుంది. ఓ ప్రముఖ భారత క్రికెటర్ రెండేళ్ల క్రితం నాకు ఫోన్ చేశాడు. అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకుని, ఆర్థికంగా భరోసా ఇచ్చే విదేశీ టీ20 లీగ్‌లలో ఆడుకోమని సూచించాడు. అతడు చెప్పినట్లు చేయడం చాలా సులువే. కానీ, నా లక్ష్యం తిరిగి భారత జట్టుకు ఆడటమే. ఆ సంఘటన జరిగి రెండేళ్లు గడిచాయి. అద్భుతమైన ఫామ్ ఇప్పుడు నేను మళ్లీ టీమిండియాలో చోటు దక్కించుకున్నాను" అని కరుణ్ నాయర్ ఆ ఇంటర్వ్యూలో వివరించారు. జూన్ 20 నుంచి ఇంగ్లండ్‌తో ప్రారంభం కానున్న అయిదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌కు భారత జట్టు ప్రకటించిన 18 మంది సభ్యుల బృందంలో కరుణ్ నాయర్ కు స్థానం లభించింది. ప్రస్తుతం అతను అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఇటీవల ఇంగ్లండ్ లయన్స్‌తో ఇండియా ఏ జట్టు తలపడిన అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో డబుల్ సెంచరీతో సత్తా చాటాడు. కరుణ్ నాయర్



2023, 2024 కౌంటీ ఛాంపియన్‌షిప్ సీజన్లలో నార్తాంప్టన్ షైర్ కు ప్రాతినిధ్యం వహించాడు. ఇన్నింగ్స్‌లో 10 మ్యాచ్‌ల్లో అక్కడ ఓ చిరస్మరణీయమైన డబుల్ సెంచరీతో సహా 736 పరుగులు చేశాడు. ఇక 2024-25 రంజీ ట్రోఫీలో విదర్భకు ఆడుతూ 16 ఇన్నింగ్స్‌ల్లో 863 పరుగులు సాధించాడు. ఇందులో నాలుగు సెంచరీలు, రెండు అర్ధ సెంచరీలున్నాయి. విజయ్ హజారే ట్రోఫీ లో ఎనిమిది ఇన్నింగ్స్‌లో ఏకంగా 779 పరుగులు చేయగా, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2024 25 టీ20 టోర్నీలో ఆరు ఇన్నింగ్స్‌ల్లో 255 పరుగులు చేసి నిలకడైన ప్రదర్శన కనబరిచాడు.

## నోటి పూతలు ఎందుకు వస్తాయో తెలుసా..?




నోటి పూతలు అనేవి చాలా సాధారణమైన సమస్య. ఇవి చిన్న గాయాల్లా కనిపించవచ్చు కానీ తీవ్రమైన అసౌకర్యాన్ని కలిగిస్తాయి - ముఖ్యంగా తినేటప్పుడు, మాట్లాడేటప్పుడు నోటి పూతల సమస్య తరచూ చాలా మందిని వేధిస్తుంది.. దీని వెనుక అనేక కారణాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు.. వేసవిలో ప్రజలు తరచుగా దీని గురించి ఫిర్యాదు చేస్తారు. ముఖ్యంగా ఈ సమస్య పిల్లలను ఎక్కువగా ఇబ్బంది పెడుతుంది. జీర్ణవ్యవస్థలో సమస్యలు వేసవిలో తరచుగా నోటి పూతల గురించి ఫిర్యాదు ఉంటుంది. కడుపు సమస్యల వల్ల నోటి పూతలు వస్తాయని వైద్యులు అంటున్నారు. జీర్ణవ్యవస్థలో సమస్యలు లేదా అధిక ఆమ్లత్వం వల్ల కూడా నోటి పూతలు వస్తాయి. నోటి పూతలకు ప్రధాన కారణాలు ఏమిటి.. వాటిని ఇంటి నివారణలతో ఎలా నయం చేయవచ్చు. దీని గురించి నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకోండి.. నోటి పూతల సమస్య తరచుగా ప్రజలకు ఉంటుంది. ఈ సమస్య తినడంలో అజాగ్రత్త కారణంగా వస్తుంది. కడుపులో సమస్య ఉన్నప్పుడు నోటి పూతలు వస్తాయి. ఈ పూతల బుగ్గ, పెదవులు, నాలుక లేదా గొంతు లోపలి చర్మంపై కూడా సంభవించవచ్చు.. నోటి పూతలు నొప్పిని కలిగిస్తాయి.. దీంతో ఆహారం తినడం, నీళ్లు తాగడం కష్టంగా మారుతుంది. ఆయుర్వేదం ప్రకారం, జీర్ణవ్యవస్థలో సమస్య ఉన్నప్పుడు, కడుపులో వేడి ఉంటుంది.. దీని కారణంగా నోటి పూతలు వస్తాయి. ఎక్కువ ఆమ్లం ఏర్పడినప్పుడ ఘజియాబాద్‌లోని ఆయుర్వేద విభాగానికి చెందిన డాక్టర్ అమిత్ ముద్గల్ వివరిస్తూ.. కడుపులో వేడి కారణంగా, తరచుగా నోటిలో పుండ్లు వస్తాయి. ఈ పుండ్లు నొప్పిని కలిగిస్తాయి, దీని కారణంగా తినడానికి.. మాట్లాడటానికి ఇబ్బంది కలిగిస్తాయి. కొన్నిసార్లు ఈ పుండ్లు నాలుకపై సంభవిస్తాయి. నాలుకపై చాలా చిన్న పుండ్లు కనిపిస్తాయి. గొంతులోని పుండ్లు అత్యంత ఇబ్బందికరమైనవి. కడుపులో ఎక్కువ ఆమ్లం ఏర్పడినప్పుడు.. అది తిరిగి నోటిలోకి వచ్చి పూతలకు కారణమవుతుంది. కడుపులో వేడితో పాటు, విటమిన్ లోపం, ఒత్తిడి, ఇన్ఫెక్షన్, ఇతర ఆరోగ్య సమస్యలు కూడా నోటి పూతలకు కారణమవుతాయి. నోటి పూతలను నయం చేయడానికి కొన్ని ఇంటి నివారణలు ఉన్నాయి. నోటి పూతల నుండి ఉపశమనం డాక్టర్ అమిత్ ప్రకారం.. నోటి పూతల విషయంలో, పటిక నీటితో పుక్కిలించాలి. ఇది పూతల నుండి త్వరగా ఉపశమనం ఇస్తుంది. దీనితో పాటు, గమ్ తిరా కడుపులోని వేడిని తగ్గించడంలో కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. నోటి పూతల విషయంలో, మీరు పెరుగు, తేనె, పసుపు, త్రిఫల, తులసి ఆకులు, ఏలకులు, సోంపు, చక్కెర సిరప్, కొత్తిమీర, లికోరైస్ కూడా ఉపయోగించవచ్చు. ఇవి నోటి పూతల నుండి త్వరగా ఉపశమనం ఇస్తాయి. ఈ పదార్థాలు కడుపులోని వేడిని కూడా శాంతపరుస్తాయి.

## చైతు సామ్ కలిసి సినిమా ప్రమోషన్ చేయనున్నారా?



**ఏమాయ చేశావె రీరిలీజ్:** నాగ చైతన్య - సమంతల కలయికపై ఉత్కం! నాగ చైతన్య, సమంత కలిసి నటించిన ఏమాయ చేశావె చిత్రం తెలుగు సినిమా చరిత్రలో ఒక క్లాసిక్ లవ్ స్టోరీగా నిలిచిపోయింది. గౌతమ్ మీనన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా విడుదలై సరిగ్గా 15 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా, అభిమానులకు ఒక గొప్ప వార్త అందింది. ఈ మర్చిపోలేని ప్రేమకథ వచ్చే నెల 18న థియేటర్లలో మరోసారి గ్రాండ్ రీరిలీజ్ కానుంది. ఈ వార్త సినీ వర్గాల్లో, ముఖ్యంగా అభిమానుల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తించింది. ముఖ్యంగా, ఈ సినిమా ప్రమోషన్ల కోసం నాగ చైతన్య, సమంత తిరిగి కలుస్తారనే చర్చ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రం కేవలం ఒక సినిమాగా కాకుండా, వారిద్దరి ప్రేమకు పునాది వేసిన చిత్రంగా కూడా ప్రసిద్ధి చెందింది. ఈ సినిమా సెట్స్‌లోనే వారిద్దరూ ప్రేమలో పడ్డారని అందరికీ తెలిసిందే. కాబట్టి, ఏమాయ చేశావె రీరిలీజ్ సందర్భం, వారిద్దరినీ మళ్లీ ఒకే వేదికపై చూడాలనే అభిమానుల ఆశను పెంచింది. విడాకుల తర్వాత పరిస్థితులు - పుకార్లునాగ చైతన్య, సమంతల వివాహం, ఆ తర్వాత వారి విడాకుల వ్యవహారం దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీసింది. ఎంతో అన్యోన్యంగా, ఆదర్శ జంటగా కనిపించిన వీరు విడిపోవడం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. ఈ విడాకుల తర్వాత వారిద్దరూ బహిరంగంగా కలుసుకోవడం గానీ, మాట్లాడుకోవడం గానీ జరగలేదు. ఎవరి కెరీర్, జీవితం వారు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో, వారి వ్యక్తిగత జీవితాలపై రకరకాల పుకార్లు షికార్లు చేస్తున్నాయి. సమంతతో విడిపోయిన తర్వాత నాగ చైతన్య శోభిత ధూళిపాళను వివాహం చేసుకోబోతున్నారని, సమంత కూడా రాజ్ నిడిమోరుతో డేటింగ్ లో ఉన్నారని సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. అయితే, ఈ పుకార్లన్నీ అధికారికంగా ధృవీకరించబడలేదు. ఇలాంటి పరిస్థితుల్లో, ఏమాయ చేశావె రీరిలీజ్ వారిద్దరినీ మళ్లీ ఒకేచోట చూసే అవకాశాన్ని ఇస్తుందని అభిమానులు ఆశించడం సహజం. అభిమానుల ఆశలు - వాస్తవాలు ఏమాయ చేశావె సినిమా నాగ చైతన్య, సమంతల కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచింది. ఈ సినిమాతోనే వారిద్దరూ అటు వ్యక్తిగతంగా, ఇటు వృత్తిపరంగా బంధం ఏర్పరచుకున్నారు. ఈ చిత్రం పట్ల ఇద్దరికీ ఎంతో ప్రత్యేకమైన భావన ఉంది. అందుకే, ఈ రీరిలీజ్ సందర్భంగా వారు కలిసి ప్రమోట్ చేస్తే, అది సినిమాకు మరింత హైప్ తెస్తుందని, అలాగే తమ అభిమానులకు ఒక మధురానుభూతిని పంచుతుందని సినీ వర్గాలు, అభిమానులు అభిప్రాయపడుతున్నారు. అయితే, వారిద్దరి మధ్య ప్రస్తుతం ఉన్న సంబంధాలను బట్టి చూస్తే, కలిసి ప్రమోట్ చేసే అవకాశం చాలా తక్కువ అనే మాటలు వినిపిస్తున్నాయి. విడిపోయిన తర్వాత తిరిగి కలవడానికి వారిద్దరూ పెద్దగా ఆసక్తి చూపించడం లేదని, వారి వ్యక్తిగత జీవితాలకు సంబంధించిన విషయాలను గోప్యంగా ఉంచుకోవడానికే ఇష్టపడుతున్నారని తెలుస్తోంది. ఏది ఏమైనా, ఏమాయ చేశావె సినిమా రీ రిలీజ్ ద్వారా సమంత, చైతన్యలను మళ్లీ ఒకే స్క్రీన్ పై చూసే అవకాశం లభిస్తుండటంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమా వారిద్దరి కెమిస్ట్రీకి నిదర్శనం, కాబట్టి రీరిలీజ్ ద్వారా మరోసారి ఆ మ్యాజిక్‌ను అనుభవించే అవకాశం దక్కుతుంది.

## తండ్రైన క్రికెటర్ నితీష్ రాణా




భారత క్రికెటర్ నితీష్ రాణా అభిమానులకు ఇది ఆనందకరమైన వార్త. నితీష్ రాణా ఇంట్లో తాజాగా ఆనందం వెల్లివిరిసింది. ఆయన భార్య సాచి మార్వా ఇద్దరు కవల మగపిల్లలకు జన్మనిచ్చారు. ఈ శుభవార్తలను నితీష్ రాణా సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. భారత క్రికెట్ జట్టుకు 3 అంతర్జాతీయ మ్యాచ్ లు ఆడిన నితీష్ రాణా ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడాడు. నితీష్ రాణా, సాచి మార్వాలు ఇద్దరు పోస్టును షేర్ చేస్తూ ఈ విషయాన్ని తెలియజేశారు. జూన్ 16న సాచి కవల మగపిల్లలకు జన్మనిచ్చినట్లు వారు పేర్కొన్నారు. దీనితో పాటు వారు పిల్లల చేతుల ఫోటోను కూడా పంచుకున్నారు. నితీష్ రాణా ఫిబ్రవరి 18, 2019న సాచిని వివాహం చేసుకున్నాడు. అభినందనలు సాచి మార్వా ఒక ఇంటీరియర్ డిజైనర్, ప్రముఖ హాస్యనటుడు అభిషేక్ కృష్ణకు సోదరి. ఇకపోతే, రిషబ్ పంత్ సోదరి సాక్షిపంత్ నూతన తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. మా చిట్టి ఆనందాల రాకకు అభినందనలు. ప్రతి బిడ్డ కోరుకునే అత్తయ్యను అవుతానని నేను వాగ్దానం చేస్తున్నాను" అని రాసుకొచ్చింది. వెంకటేష్ అయ్యర్, పీయూష్ చావ్లా, రాహుల్ తెవాటియా, రమణ్‌దీప్ సింగ్ వంటి ఇతర క్రికెటర్లు కూడా నితీష్‌కు అభినందనలు తెలిపారు. 2021లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన నితీష్ రాణా కేవలం ఒక వన్డే, 2 టీ20 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. ఈ 3 మ్యాచ్‌లను అతను జులైలో శ్రీలంకతో ఆడాడు. ఒక వన్డేలో 7 పరుగులు, 2 టీ20 ఇన్నింగ్స్‌లలో 15 పరుగులు చేశాడు. ఆ తర్వాత నితీష్ రాణా ఎటువంటి అంతర్జాతీయ మ్యాచ్ ఆడలేదు. నితీష్ రాణా 54 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లలో 2954 పరుగులు, 78 లిస్ట్ ఏ మ్యాచ్‌లలో 2281 పరుగులు చేశాడు. ఐపీఎల్‌లో నితీష్ రాణా 3 వేర్వేరు జట్ల తరఫున మొత్తం 118 మ్యాచ్‌లు ఆడాడు. నితీష్ తన ఐపీఎల్ కెరీర్‌ను 2016లో ముంబై ఇండియన్స్ తరఫున ఆడుతూ ప్రారంభించాడు. ముంబై ఇండియన్స్ తరఫున 2 సీజన్లు ఆడిన తర్వాత, అతను 7 సీజన్లు కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) తరఫున ఆడాడు. 2025కు ముందు కేకేఆర్ అతన్ని విడుదల చేయగా, ఆ తర్వాత అతన్ని రాజస్థాన్ రాయల్స్ కొనుగోలు చేసింది. రాజస్థాన్ తరఫున ఆడిన 11 మ్యాచ్‌లలో నితీష్ రాణా 217 పరుగులు చేశాడు, ఇందులో 2 అర్ధ సెంచరీ ఇన్నింగ్స్‌లు ఉన్నాయి.

## అభిమానుల గిఫ్ట్ కి ఆగ్రహం వ్యక్తం చేసిన కమల్ హాసన్

కమల్ హాసన్‌కు చేదు అనుభవం: కార్యకర్తతో కత్తి గొడ! చెన్నైలో జరిగిన మక్కల్ నీది మయ్యం పార్టీ సమావేశంలో ఆ పార్టీ అధినేత, విలక్షణ నటుడు కమల్ హాసన్‌కు ఊహించని అనుభవం ఎదురైంది. తమిళనాడు నుంచి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన కొద్ది రోజుల తర్వాత ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో, సొంత పార్టీ కార్యకర్తల నుంచి ఆయనకు అసహనం కలిగించే సంఘటన చోటు చేసుకుంది. బహిరంగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కమల్ హాసన్ వేదికపై ఉండగా, కొందరు కార్యకర్తలు ఆయనకు ఒక భారీ కత్తిని బహుకరించే ప్రయత్నం చేశారు. తొలుత నవ్వుతూనే కమల్ ఆ కత్తిని స్వీకరించినప్పటికీ, ఆ తర్వాత జరిగిన పరిణామాలు ఆయన సహనాన్ని కోల్పోయేలా చేశాయి. కార్యకర్తలు కత్తిని చేతితో పట్టుకుని పైకెత్తాలని, ఫోటోలకు ఫోజులు ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో పరిస్థితి మారిపోయింది. ఈ అనూహ్య పరిణామంతో వేదికపై కాసేపు గందరగోళం నెలకొంది. వేదికపై గందరగోళం -కమల్ హాసన్ అసహనం కమల్ హాసన్‌కు కత్తిని బహుకరించిన తర్వాత, ఒక కార్యకర్త ఆ కత్తిని ఒరలో నుంచి తీసి బలవంతంగా ఆయన చేతికి అందించడానికి ప్రయత్నించాడు. తొలుత కూల్‌గా తల అడ్డంగా ఊపుతూ సున్నితంగా నిరాకరించిన కమల్, కార్యకర్త ఒత్తిడి చేయడంతో సహనం కోల్పోయారు. కత్తిని కిందపెట్టండి!" అంటూ గట్టిగా హెచ్చరించారు. ఈ సంఘటన జరుగుతున్నప్పుడు వేదికపై తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఆ తర్వాత కూడా కార్యకర్తలు కమల్‌తో ఫోటోలు దిగేందుకు ప్రయత్నించగా, అక్కడే ఉన్న పోలీసులు జోక్యం చేసుకుని సదరు కార్యకర్తలను బలవంతంగ తీసుకెళ్లారు.